TIMES OF VARTHA (12-12-23)ff_times of varha main (13-2).qxd 12/12/2023 5:58 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | మంగళవారం, 12 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 159 | పేజీలు 09 | వెల : 6/-




## కాళేశ్వరంపై విచారణకు ఆదేశిస్తాం

నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

బ్యారేజీలు డిజైన్‌చేసిన, నిర్మించిన వారిని బాధ్యులుగా చేస్తాం

14న శాఖ బాధ్యతలు చేపడతా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణంలో లోపాలపై రాష్ట్ర మంత్రివర్గం ఆదేశాల మేరకు విచారణకు ఆదేశిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగడంతో పాటు అన్నారం బ్యారేజీలో బుంగలు ఏర్పడిన నేపథ్యంలో.. వాటిని డిజైన్ చేసిన, నిర్మించిన వారిని బాధ్యులుగా చేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై సవివరంగా లిఖితపూర్వక వివరణ సమర్పించాల్సిందిగా నీటిపారుదల శాఖను ఆదేశించినట్టు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల మంత్రిగా నియమితులైన తర్వాత తొలిసారిగా సోమవారం జలసౌధకు వచ్చిన మంత్రి.. శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిపై ఈఎన్‌సీ సి.మురళీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ ఇచ్చారు. సమీక్ష అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. మిగతా 6లో..

## నేటి నుంచే రైతుబంధు నిధుల విడుదల..

రూ.2 లక్షల రుణమాఫీపై కార్యాచరణ ప్రణాళిక

ప్రజా దర్బార్.. ఇక నుంచి ప్రజావాణి

వారానికి రెండు రోజులు నిర్వహణ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని రైతులందరికీ రైతు బంధు నిధులను అన్నదాతల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియను తక్షణమే (సోమవారం సాయంత్రం నుంచే) ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది కలగకుండా పంట పెట్టుబడి సాయాన్ని అందించాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసా కింద ఒక్కో రైతుకు రూ.15 వేలు ఇస్తామని ప్రకటించింది. అయితే దానికి విధి విధానాలు, నియమనిబంధనలు ఖరారు కాకపోవటంతో ప్రస్తుతానికి బీఆర్ఎస్ సర్కారు అమల్జేసిన రైతుబంధు కిందే నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంబంధిత నిధులు ఇప్పటికే ట్రెజరీల్లో ఉన్నందున వెంటనే మిగతా 5లో..

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్... జనార్దన్‌రెడ్డి రాజీనామా

అంతకు ముందు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ

ఆ తర్వాత కొద్దిసేపటికే రాజీనామా..

ఆమోదించిన గవర్నర్

ప్రశ్నపత్రాల లీకేజీలతో దెబ్బతిన్న కమిషన్ పరపతి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం సాయంత్రం గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌కు రాజీనామా పత్రం సమర్పించారు. ఆయన రాజీనామాను ఆమోదించిన మిగతా 6లో..

## రద్దు సబబే..

ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఈ ఆర్టికల్ ను రద్దు చేయడం సబబేనని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టేస్తూ ఏకగ్రీవంగా మూడు తీర్పులు వెలువరించింది. ఆర్టికల్ 370 తాత్కాలిక ఏర్పాటేనని, దాని రద్దుకు రాష్ట్రపతికి పూర్తి అధికారాలున్నాయని స్పష్టం చేసింది. లద్దాఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడాన్ని సమర్థించింది. జమ్మూ కశ్మీర్‌కు తక్షణం రాష్ట్ర హెూదాను పునరుద్ధరించి సెప్టెంబర్ 30లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించా లని కేంద్రాన్ని ఆదేశించింది. కశ్మీర్లో మానవ హక్కుల హననంపై స్వతంత్ర కమిషన్ ఆధ్వర్యంలో నిష్పాక్షిక దర్యాప్తు జరగాలంటూ జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ విడి తీర్పు వెలువరించారు. కేంద్రపాలిత ప్రాంతాల ఏర్పాటుకు సహేతుక కారణాలు ఉండి తీరాల్సిందేనని జస్టిస్ సంజీవ్ ఖన్నా తీర్పులో పేర్కొన్నారు. ఈ తీర్పు చరిత్రాత్మకమంటూ మోదీ ప్రస్తుతించారు. ఆరెస్సెస్, బీజేపీ ఈ తీర్పును స్వాగతించగా కాంగ్రెస్, ఇతర విపక్షాలు భిన్నంగా స్పందించాయి.




ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు తీర్పు

జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించండి

సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు జరపండి : కేంద్రానికి ఆదేశం

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హెూదా కల్పించిన ఆర్టికల్ 370ని మోడీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని సుప్రీంకోర్టు సోమవారం సమర్థించింది. ఈ అధికరణ తాత్కాలికమైనదేనని, దీనిని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుందని స్పష్టం చేసింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించి, వచ్చే సంవత్సరం సెప్టెంబర్ 30వ తేదీ లోపు ఎన్నికలు నిర్వహించాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ దాఖలైన పలు పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్, సంజయ్ ఖన్నా, బీఆర్ గవాయ్, సూర్యకాంతతో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించిన విషయం తెలిసిందే. తీర్పు సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. జమ్మూకాశ్మీర్‌కు అంతర్గత సార్వభౌమాధికారం లేదని తేల్చి చెప్పింది. రాష్ట్రపతి పాలన అమలులో ఉన్నప్పుడు కేంద్రం తీసుకునే మిగతా 6లో..

## రాష్ట్రంలోనే భువనగిరిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

7లో..

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా

అన్నదాతలకు ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నవారితో మమేకమౌతా

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి


## కేసీఆర్ త్వరగా కోలుకోవాలి..

త్వరగా కోలుకుని ప్రజాసేవకు రావాలి

కేసీఆర్‌కు చంద్రబాబు సహా పలువురి పరామర్శ

భట్టి, చిరంజీవి, ప్రకాశ్‌రాజ్, భీమ్ ఆర్మీ చీఫ్ , ప్రవీణ్‌కుమార్ రాక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావును తెలుగు దేశం అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు పరామర్శించారు. వీలైనంత తొందరగా కోలుకొని ప్రజాసేవకు రావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను సోమవారం చంద్రబాబు కలిశారు. దాదాపు ఇరవై నిమిషాలు అక్కడ గడిపారు. పక్కనే కూర్చుని కేసీఆర్‌తో మాట్లాడారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వద్ద చంద్రబాబుకు యదోశ యాజమాన్యంతోపాటు మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, వి. శ్రీనివాస్‌గౌడ్, ఇతరులు స్వాగతం పలికారు. కేసీఆర్ దగ్గరే ఉన్న కేసీఆర్ కుమారుడు కేటీఆర్, కూతురు కవితతోనూ చంద్రబాబు ముచ్చటించారు. అనంతరం ఆస్పత్రి వెలుపల మీడియాతో మాట్లాడుతూ 'ఆయనతో మాట్లాడాలనిపించి వచ్చాను. కోలుకోవడానికి ఆరువారాల సమయం పడుతుందని వైద్యులు చెప్పారు. చాలా చక్కగా అపరేషన్ జరిగింది. త్వరలోనే కేసీఆర్ మామూలుగా నడుస్తారు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పరామర్శించి వెళుతున్న క్రమంలో కేటీఆర్, చంద్రబాబును ఆస్పత్రి బయటకు తోడ్కొని వచ్చి మిగతా 7లో..

## మధిరలో ఇందిర డైరీ ప్రాజెక్టుకు శ్రీకారం

డిఆర్డిఓ, ఐకెపి అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష

నాలుగు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఏర్పడనున్న పరిశ్రమ

ఇందిర డైరీలో వచ్చే లాభాలు వాటాదారులకే పంపిణీ

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే ఇందిర డైరీ లక్ష్యం

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన

డిప్యూటీ సీఎం భట్టి



టైమ్స్ ఆఫ్ వార్త - మధిర

ఇందిర పాడీ డైరీ ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తానని అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడానికి డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం గా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మధిర నియోజకవర్గానికి వచ్చిన ఆయన సోమవారం డిఆర్డిఓ ఐకెపి అధికారులను మధిర క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని ఇందిరా డైరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని దశ దిశ నిర్దేశం చేశారు. 2013- 14 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టును అమలు చేయాలని భావించిన ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇందిర డైరీ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (మధిర విలేజ్ పేరిట) ఏర్పాటు చేసి పరిశ్రమ ఏర్పాటు కావలసిన భూమిని సైతం అలాట్మెంట్ చేయించారు. రాష్ట్ర పునర్విభజన జరిగిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టును కాగితాలకే పరిమితం చేసింది. ఈ ప్రాజెక్టు పట్ల సరైన అవగాహన లేకపోవడం, అమలు చేయాలన్న చిత్తశుద్ధి లోపించడం వల్ల పది సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా నిర్లక్ష్యానికి గురైంది. నియోజకవర్గ అభివృద్ధి పట్ల విజన్ ఉన్న నాయకుడు భట్టి విక్రమార్కమల్లు తిరిగి ఈ ప్రాజెక్టును మధిరలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఇందిర డైరీ ఏర్పాటు కావడం వల్ల నియోజకవర్గంలోని డ్వాక్రా సంఘాల్లో ఉన్న 53 వేల మంది మహిళలు పాడి పారిశ్రామికవేత్తలుగా ఎదగనున్నారు. వీరికి పాల ఉత్పత్తిపై ఇచ్చే ఆదాయంతో పాటు డైరీకి వచ్చిన లాభాల్లో కూడా వాటాదారులుగా కల్పించి లాభాలను పంచుతారు. వీరితోపాటు వ్యవసాయంపై అవగాహన కలిగిన నిరుద్యోగ యువతకు కూడా ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా మిగతా 7లో..

TIMES OF VARTHA (12-12-23)ff_times of varha main (13-2).qxd 12/12/2023 5:58 AM Page 2



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-12-2023



## చలో ఢిల్లీ విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

డిసెంబర్ 19 తేదిన ప్రస్తుతం జరుగుతున్న శీతాకాలపు పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పోట్టిగిని శంకర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.సోమవారం కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేయించి, పార్లమెంటుకు పంపిస్తే బిజెపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో ఎస్సి వర్గీకరణ చేస్తామని చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన వర్గీకరణ ఊసే ఎత్తడం లేదన్నారు. చివరకు హైదరాబాదులో విశ్వరూపం మహాసభకు వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్గీకరణ చేస్తా అని చెప్పకుండా కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నాడని, దుసెంబర్ 19న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర మహాధర్న చేపడతామని, పెద్దన్నలా వ్యవహరించి నరేంద్ర మోడీ ఎస్సి వర్గీకరణ చేయిస్తామని, ఇప్పటికైనా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టించాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రామస్వామి, బసవరాజు, నారయ్య, నాగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

గర్భిణులు పౌష్టి కాహారం తీసు కోవాలని భిక్కనూర్ మండల వైద్యాధి. కారి హేమీమా చెప్పారు. మండల కేంద్రంలో గల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో సోమ వారం అమ్మ ఒడి కార్య క్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా గర్భిణులు పెద్ద ఎత్తున ఆసు పత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేసు కున్నారు. అనంతరం మాట్లాడుతూ. క్రమం తప్ప కుండా గర్భిణులు వైద్య పరీక్షలు చేసు కోవాలని సూచించారు.

## సిద్ధ రామేశ్వరాలయంలో కార్తీకమాస పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండల కేంద్రంలో గల సిద్ధ రామేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాస పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అభిషేకాలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి,



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి చెప్పారు. మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. అయితే పండించిన పంటలకు వచ్చేలా తమ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు రాజమౌళి పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మతో గొడవ.. చివరికి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



అమ్మతో గొడవపడి తీవ్ర మనస్థా పానికి చెందిన ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ తన తల్లితో తరచూ గొడవ పడేవాడు. ఈ క్రమంలో మనోవేదన చెందిన వెంకటేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందినట్లు చెప్పారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

## మాయా జూదంలో శకునినే మించిన పాత్రలు

# పేకముక్కల్లో ఘరానా మోసం

### మండల కేంద్రంలో కొందరు కొండాపూర్ గ్రామానికి చెందిన

### కొంత మంది కలిసి మోసం

టైమ్స్ ఆఫ్ వార్త రాంజంపేట



పాచికలు మార్చి శకుని ఆడించిన మాయా జూదంతో మహాభారత యుద్ధం జరిగింది. పాచికలతో శకుని మాయాజూదం ఆడితే హైటెక్ హంగులతో పేకాటలో మాయ చేశాడీ అభినవశకుడు. టెక్నాలజీ సాయంతో మూడు ముక్కలాటను మాయా జూదంగా మార్చారు. లక్షలు గడించాడు నిజానికి పేకాటలో అదృష్టం ఉంటే డబ్బులు వస్తాయి. దురదృష్టం వెంటాడితే చిల్లి గవ్వ కూడా మిగలదు. మూడు ముక్కలాటలో కొందరు భారీగా డబ్బులు పోగేసుకుంటే, సర్వం పోగొట్టుకుని రోడ్డున పడ్డవారు ఎందరో ఉన్నారు. ఎలాంటి మోసం, వంచన లేకుండా సాగే మామూలు ఆటలో ఇలాంటి సహజంగా జరుగుతుంటాయి. ఇలా అదృష్ట, దురదృష్టాలను నమ్ముకోకుండా అచ్చంగా పేకాటలో గెలవడమే పనిగా పెట్టుకోవాలన్నారు. రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి 30 వయస్సు ఆలోచన అంటే మాయాజూదం. పాచికలు మార్చి శకుని కౌరవులను గెలిపిస్తే శకునిని మించిన మాయా జాలంతో లక్షలు గడించేందుకు ప్లాన్ వేశాడు. అందుకు తగ్గట్టుగా అన్నీ సమకూర్చుకున్నాడు. అనుకున్నట్లుగానే గేమింగ్ నిర్వహించాడు. ఎన్నిసార్లు ఆడినా, ఎలా ఆడినా గెలుపు అతడిదే. కట్టలు కట్టలుగా డబ్బులు వచ్చి పడ్డాయి. అలా లక్షలకు లక్షలు సంపాదించాడు. అతడితో ఆడిన వాళ్లంతా జేబులకు చిల్లు పెట్టుకున్నారు. ఇలా ఎన్నిసార్లు అతడు గెలవడానికి ఉపయోగపడింది అదృష్టం కానే కాదు. ఓ చైనా పరికరం. సరదాగా ఆడుకునే పేకాట కోసమూ. ఓ మోసపూరిత పరికరాన్ని తయారు చేసి ప్రపంచ మార్కెట్ లోకి వదిలింది మాయదారి చైనా. పేకముక్కలు, మొబైల్ స్కానర్లతో పేకాట పేరుతో లక్షలు కొల్లగొట్టాడు చైనా తయారీ పేకముక్కల్లో మాగ్నటిక్ సెన్సార్లు ఉంటాయి. వాటిని స్కాన్ చేసే పరికరం కూడా ఉంటుంది. స్కాన్ చేసిన కార్డు వివరాలు మొబైల్ లో ఎప్పటికప్పుడు వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఒకవేళ మొబైల్ పని చేయకపోతే డబ్బు నోట్ల కట్టల లోపల మరో స్కానింగ్ పరికరం ఉంచాడు. దీనితో ఏ ముక్క ఎటువస్తుందో సదరు వ్యక్తి మరియు అతనితో ఆడే ఐదుగురు వ్యక్తులకు ఇట్టే తెలిసిపోతుంది. హైటెక్ ఫ్రాడ్ ను ప్రముఖ పత్రిక రిపోర్టర్ గుట్టు రట్టు చేశారు. ఈ ఆటను నిర్వహిస్తూ పేకాట ఆడేందుకు వచ్చిన వారందరి జేబులు గుల్ల చేశాడు. అది తెలుసుకుని షాక్ తిన్నారు. హైటెక్ గేమింగ్ తో మోసానికి పాల్పడుతున్న ఐదుగురిని వారిని త్వరగా పట్టుకుని దాదాపు 15 లక్షల నుండి 30 లక్షల రూపాయలు రాజంపేట మండల కేంద్రంలో పలువురి డబ్బు పొగిట్టుకున్నట్లు తెలుస్తోంది. కొందరికి విషయం తెలిసి పోలీస్ స్టేషన్ వెళితే బాగుండదని వెళ్లడం లేదు. మరి కొందరు వారి మాయ మాటలు వింటూ పోలీస్ స్టేషన్కు వెళ్లడం లేదు. దీనిపై ఏ ఒక్కరూ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే దాదాపు 50 నుండి 60 మంది బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉంది. వారు నుంచి 15 నుంచి 30 లక్షల రూపాయలను దోచుకున్నట్లు ప్రముఖ పత్రిక రిపోర్టర్ తన యొక్క గ్రౌండ్ రిపోర్టులో తెలుసుకోవడం జరిగింది. మరి ఈ వార్త వచ్చిన తర్వాత స్థానిక ఎస్సై ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..???మోసానికి పాల్పడుతున్న వారికి ఎవరు దొరికినా వారికి మత్తు పాన్యాలలో మత్తు కలిపి తాగించి పేకాటకు తీసుకువెళ్లి వారి జేబులో చిల్లు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. రాజంపేట మండల కేంద్రంలో పేకాట స్థావరాలపై ఎస్సై కన్నుపెట్టిన దొరకని వీరులు. ఉదయం నుంచి రాత్రి 12 గంటల వరకు రాజంపేటలో పేకాటకు తిరుగులేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ యొక్క విషయాన్ని ఎవరైతే రాజంపేటకు చెందినవారు ఉన్నారో వారి స్వయంగా ఒప్పుకొని డబ్బులు ఇస్తామని మాయ మాటలు చెబుతూ కాలం ఎల్ల తీస్తున్నారు. కొందరు రిపోర్టర్ తో మాట్లాడుతూ పేకాట ఆడితే 200 జరిమానా రూపాయలు కడితే అయిపోతుంది. పేకాట ఆడితే గతంలో బట్టలు విప్పదీసి రోడ్డుమీద కొట్టుకుంటూ తీసుకెళ్లాలని రాజంపేట ప్రజలు ఎంతో ఆతృతంగా వేచి చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ తేవడం వల్ల వారిని కోర్టు ముందు హాజరు పరుస్తారు. కాకపోతే వీరిని కోర్టు కఠినంగా మూడు నెలల జైలు శిక్ష విధించేటట్టు చూడాలని ప్రజలు అంటున్నారు. కొందరు ఇప్పటికే వారి భార్యల యొక్క పుస్తెల తాడులు అమ్ముకున్న వైనం ఈ కథలో ఇద్దరికీ వర్తించింది. కొందరు భూములను కోల్పోయారు. మరి ఏది ఏమైనప్పటికీ మరి రాజంపేట మండలంలో పేకాట రాయుళ్ల పని పోలీసులు గట్టిగా చేస్తారని ప్రజలు నమ్ముతున్నారు. వారికి సంబంధించిన పూర్తి వివరాలను రిపోర్టర్ పోలీస్ వ్యవస్థకు సహకరిస్తారని తెలిపారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

### హాజరైన మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.....



టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో కార్తీక మాసం పురస్క రించుకొని సోమ వారం శివ పార్వతుల కళ్యా ణాన్ని ఘనంగా నిర్వ హించారు. మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై శివ పార్వతుల కళ్యాణంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం భక్తు లను ఉద్దేశించి ఆధ్యా త్మిక ప్రసంగం చేశారు. ఉదయం ఆలయ కమిటీ అధ్యక్షులు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి ఇంటి నుంచి ముత్యాల తలంబ్రాలు నూతన వస్త్రాలు ఊరే గింపుగా తీసుకొని వచ్చారు. అనంతరం పండితుల వేద మంత్రాలు మధ్య శివ పార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం అందించారు. ఈ కార్య క్రమంలో శంకర్ గురు స్వామి, కొత్త కొండ భాస్కర్ స్వామి, పిన్నూరి మల్లి కార్జున స్వామి, విట్టల్ రెడ్డి స్వామి, అన్న ప్రసాద తాత రాజ గౌడ్ ఆలయ కమిటీ ప్రధాన కార్య దర్శి శంకర్ గౌడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 9, 10 తరగతులకు ఉచిత పుస్తకాలు పంపిణీ



టైమ్స్ అఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు సుమారు 50 వేల విలువగల "ఆల్ ఇన్ వన్" పుస్తకాలను 12 వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి తన సొంత ఖర్చులతో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచితంగా అందించిన పుస్తకాలను ఉపయోగించుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా కిషన్, ఆల్ ఇన్ వన్ బుక్ సెల్లర్ సిబ్బంది రాకేష్, ఉపాధ్యాయులు కరుణ, నీలిమ, సునీత, జంగం శ్రీశైలం, సహేందర్, సాయిలు, సంజీవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు శశిధర్ రావు, ద్యావరి నరేష్ , కాసర్ల నరేష్, కాసర్ల భాను, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం




### రేణుక,సాయికిరణ్ ఓకేషనల్ కళాశాలల యాజమాన్యలపై

### వెంటనే చర్యలు తీసుకోవాలి....

### రోడ్డు పక్కనే ఈ కళాశాలు కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు

### చేయకుండా టీ.సి.లు మేమ్మోల పేరిట 3 నుంచి 5 వేల రూపాయల వరకు

### వసూళ్లు.....

### ఈ కళాశాలల్లో అయితే ఫైర్ సెప్టీ,ప్లే గ్రౌండ్,సైన్స్

### ల్యాబ్స్,కంప్యూటర్లు అసలే లేవు....

### మమ్ముల మత్తులో జిల్లా నోడల్ అధికారి....

### ( టి ఎన్ వి ఎస్ ) జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ డిమాండ్....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో ఉన్న రేణుక,సాయి కిరణ్ ఓకేషనల్ కళాశాలల యాజమాన్యలు ఇష్టానూ సారంగా అధిక పీజులు వాసులు చేస్తున్నారని ( టి ఎన్ వి ఎస్ ) తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ మండలం పట్టణంలో ఉన్న రేణుక,సాయి కిరణ్ ఓకేషనల్ కళాశాలలోఓకేషనల్ పూర్తి అయిన ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తమ తమ టీ.సీ.లు మేమేల కోసం వస్తే ఈ కళాశాలలో చెలించవాల్సిన పీజులను పూర్తి స్థాయిలో చెలించినప్పటికి ఆయా సర్టిపికెట్స్ ఇవ్వాలంటే 3 వేల నుంచి 5 వేల రూపాయల వరకు చెలించవాల్సిందేనని ఈ కళాశాలల యాజమాన్యలు డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా నోడల్ అధికారి విద్యార్థులకు టీ.సీ.లు కానీ మేమేల విషయంలో అందించేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయ వద్దని ఆదేశాలు జరిచేసి నప్పటికీ ఈ కళాశాల యాజమాన్యలు మాత్రం అమలుకు నోచు కోవడం లేదని ఆయన తెలిపారు. ఈ కళాశాలల్లో అయితే అర్హులైన లేక్చురర్లతో విద్యాబోధన చేపడుత లేరని, ఫైర్ సెప్టీ, ప్లే గ్రౌండ్, కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్స్, సరైన సదుపాయాలు లేవని ఆయన అన్నారు. రోడ్డు పక్కన ఉన్న ఈ కళాశాలకు కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల దెగ్గర నుంచి ఇష్టం వచ్చినట్లు విచ్చాలవిడిగా అధికాపిజులు వాసులు చెంస్తూన్నారని, ఈ కళాశాలలో అర్హులైన లెక్చరర్లు లేక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ రేణుక,సాయి కిరణ్ కళాశాల యాజమాన్యలపై పై జిల్లా నోడల్ అధికారి జిల్లా ఉన్నత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేసి ఈ కళాశాలల యొక్క గుర్తింపులను వెంటనే రద్దు చేయాలని ఆయన జిల్లా విద్యా శాఖ అధికారులను కోరారు. లేని యెడల తమ సంఘము ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్య క్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వ హెచ్చరించారు.



TIMES OF VARTHA (12-12-23)ff_times of varha main (13-2).qxd 12/12/2023 5:58 AM Page 3



# ప్రకృతి సంపదనను పరిరక్షిద్దాం




## నిబంధనలకు విరుద్ధంగా ప్రకృతి సంపద కొల్లగొడితే

## ఊరుకునే ప్రసక్తి లేదు :ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.

- టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

అంకాపూర్ మాక్లూర్ మండల కేంద్రాలలోని మైనింగ్ ,క్రషర్ కేంద్రాల పరిశీలన.ఆర్మూర్ నియోజక వర్గం బిజెపి ఎం.ఎల్.ఏ పైడి రాకేష్ రెడ్డి, సోమవారం రోజున నియోజకవర్గం లోని అంకాపూర్, మాక్లూర్ మండలాలలో జరుగుతున్న క్రషర్ మరియు మైనింగ్ ప్రదేశాలను సందర్శించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంపదను కొల్లగొడుతూ, ప్రకృతిని సంపదను భవిష్యత్ తరాలకు అందకుండ,నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయని, మరియు ముఖ్యంగా మాక్లూర్ ప్రాంతంలో నిర్వహించే మైనింగ్ వలన, మైనింగ్ నిర్వాహకులు కొండలను బ్లాస్ట్ చేయడానికి భారీ బాంబులను ఉపయోగించడం వలన, ఆ శబ్దాలకు సమీప ప్రాంతంలో నివసించే మహిళలు గర్భస్రావాలు సైతం ఐన సంఘటనలు ఉన్నాయని, వీటన్నింటికీ కారణం మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అని, అన్నారు . వీటి వలన వడ్డెర కులస్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వారికి ఉపాధి కరువైందని, మరియు సమీప ప్రదేశంలో నివసించే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు .అధికారులను బెదిరించి,సమీప బంధువులకు, కాంట్రాక్టర్లకు, పనులను అప్పగించడం, వారు ఇష్టాను రీతిలో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ జరపడం వలన, ప్రకృతి సమతుల్యం దెబ్బతినడమే కాకుండా, ప్రభుత్వ ప్రజా



సంపాదనకు తీవ్ర భంగం కలుగుతుందని అన్నారు.ఇలాంటి వాటిపైన ఉపేక్షించే ప్రసక్తే లేదని వారు తెలియజేస్తూ, అక్రమ క్వారీల పైన సి.బి.సి.ఐ.డి విచారణ జరిపించాలని, అంతేకాకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆర్మూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై ప్రత్యేక దృష్టి సాగించాలని తెలియజేస్తానని అన్నారు. అధికారులకు ఇప్పటివరకు మైనింగ్ ఏ రకంగా జరిపించారో క్రమ విక్రయాలను పూర్తిగా వివరించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు మైనింగ్ పనులను నిలిపివేయాలని అధికారులను సూచించారు. కార్యక్రమానులో ఈయనతోపాటు మాక్లూర్ మండల తహసీల్దార్ బషీర్, ఆర్ ఐ షఫీ, బీజేపీ మండల అధ్యక్షులు సురేష్, వినోద్.

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజా వాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిస్తూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీ కృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి 38 ఫిర్యాదులు అందాయి.రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక విరామం అనంతరం సోమవారం నుంచి ఈ కార్యక్రమాన్ని తిరిగి చేపట్టారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా,పి.యాదిరెడ్డి,నిజామాబాద్ నగరపాలక సంస్థ కమి షనర్ ఎం.మకరంద్, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమ ర్పించారు.కాగా,ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంటవెంట పరిష్కరించాలని కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. ప్రజావాణి వినతులపై చేపట్టిన చర్యల గురించి ఫిర్యాదు దారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ.., ప్రజావాణి సైట్ లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని సత్కరించిన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త ౹ు బాన్సువాడ:

శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బాన్సువాడ నియోజకవర్గం నుండి ఘనవిజయం సాధించిన పోచారం శ్రీనివాసరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.సోమవారం బాన్సువాడ పట్టణంలోని బారాస పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పోచారం ని కలిసిన బాన్సువాడ పట్టణ, మండలాల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోచారం ని శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పోచారం చేసిన ప్రజా సేవ, బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి ఆయన ఘనవిజయానికి తోడ్పడిందని కొనియాడారు.తనకు శుభాకాంక్షలు తెలియజేసిన అందరికి పోచారం ధన్యవాదాలు తెలిపారు. బాన్సువాడ గ్రామీణమండలం రాంపూర్ తాండ గ్రామానికి చెందిన బారాస నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా హాజరై పూలమాల, శాలువాతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల వైసీపీ హరి సింగ్ భారత మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్, సర్పంచ్ లలిత శ్రీనివాస్ నాయక్, అంబర్ సింగ్, హర్జా నాయక్, పీర్ సింగ్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి, అధికారుల ప్రత్యేక చొరవతో నేడే నిజం సాగర్ నీరు విడుదల



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర నూతన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి నిజం సాగర్ నీటిని విడుదల చేయాలని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కోరడంతో నేడు నిజం సాగర్ నీటిని విడుదల చేయడానికి ఇరిగేషన్ అధికారులు ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. వాస్తవానికి గతంలో డిసెంబర్ 16న నీళ్లు విడుదల చేయాలని నిర్ణయించారు. వరి నాట్లు వేసుకోవడానికి సమయం సరిపోకపోవడంతో వెంటనే నిజాంసాగర్ నీటిని విడుదల చేయాలని అనే విషయాన్ని ఇరిగేషన్ శాఖ మంత్రి తోపాటు ఇంజనీర్ శ్రీనివాస్ తో సైతం మాట్లాడి నీటి విడుదలకు ఒప్పించినట్లు వారు తెలిపారు. నియంసాగర్ రాయకట్టు రైతుల కోరిక మేరకు నిజం సాగర్ నీటి విడుదలకు అంగీకరించిన రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, చీప్ ఇరిగేషన్ ఇంజనీర్ శ్రీనివాస్లకు నిజం సాగర్ ఆయకట్టు రైతుల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులుఉన్నారు.


## కందుకూర్తి లోని సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కందుకూర్తి లోని సీతారామా చంద్ర స్వామి వారిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశి నుంచి నాసిక్ వరకు గోదావరి పరిక్రమణ యాత్ర సాగుతుందన్నారు. ఎంతో మంది స్వామిజీలు ఈ యాత్రకు రావడం జరిగిందని, వారిని దర్శించుకోవడం నా పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈ యాత్రలో గుజరాత్ రాష్ట్రానికి చెందిన మంగళ పిఠాధిపతి మాధవ చార్య ఆశీర్వాదం తీసు కోవడం ఆనందంగా ఉందన్నారు.నా ట్రస్ట్ ద్వారా అనేక దేవాలయాలకు తోచినంత సహాయ సహకారం అందించానన్నారు.అందులో భాగంగా ఇక్కడ సీతారాముల విగ్రహాలను అందించానని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారాం దాం సంత్ సేవశ్రమం మహారాజ్ సీతరం త్యాగీ, రెంజల్ జడ్పీటీసి సంతోష్, మండల నాయకుడు లోలం కిషోర్, వైస్ ఎమ్ పి పి యోగేష్, బీజేపీ నాయకుడు గోవింద్, మహేష్, రమేష్, అంజగౌడ్, నిజామాబాదు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే పోచారం....



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల దేవస్థానాన్ని సోమవారం మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని శ్రీ వెంక టేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు,బరాస నాయకులు,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ను కలిసిన పోలీస్ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

నూతనంగా ఎన్నికైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజక వర్గానికి మొదటి సారిగా వచ్చిన సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ పోలీసు అధికారులు మర్యాద పూర్వకంగా సోమవారం కలిసారు. వారిలో ఎల్లారెడ్డి డి ఎస్ పి శ్రీనివాసులు, సి ఐ శ్రీనివాస్, సి ఐ రామన్, వివిధ పోలీసు స్టేషన్ ల ఎస్సైలు పాల్గొన్నారు.

## రైల్వే టికెట్ ధరలను నియంత్రించాలి

### నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పార్కింగ్ చార్జీలు తగ్గించి

### ఇతర సమస్యలు పరిష్కరించాలి

### పి.డి.ఎస్.యూ, పి.వై.ఎల్ ఆధ్వర్యంలో వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైల్వే టికెట్ చార్జీలు తోపాటు టూవీలర్ పార్కింగ్ చార్జీలు తగ్గించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షుడు వనమల సత్యం డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించాలని నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో డిప్యూటీ స్టేషన్ మేనేజర్ చందన్ కుమార్ కు పి.డి.ఎస్.యూ, పి.వై.యల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రెండేళ్లలో ప్యాసింజర్, ఎక్స్ ప్రెస్ రైళ్ల టికెట్ ధరలు విపరీతంగా పెంచటం జరిగిందని వాటిని వెంటనే తగ్గించాలని, వాహనాల పార్కింగ్ చార్జీలు రోజు కి రూ.60 వసూలు చేస్తున్నారని తెలిపారు. సికింద్రాబాద్ వరకు డబుల్ లైన్ ఏర్పాటు చేయాలని, స్టూడెంట్స్ కు ఉ చిత రైల్వే పాస్ లు ఇవ్వాలని,రైల్వే స్టేషన్ లో త్రాగునీరు సరిగ్గా లేక ప్రయాణికులు బయటకొనుక్కునే పరిస్థితి ఉందని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, పి.డి.ఎస్.యూ, పి.వై.ఎల్ నాయకులు వసరి సాయినాథ్, భాస్కర్, మనోజ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారంను సత్కరించిన ప్రజా ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి మొదటిసారి బీర్కూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి విచ్చేసిన మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని సోమవారం స్థానిక ప్రజా ప్రతినిధుల అభిమానులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ని కలిసిన బాన్సువాడ భాజపా నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త ౹- బాన్సువాడ:

శాసనసభ ఎన్నికల్లో మూడవసారి గోషమా హల్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే రాజా సింగ్ ను సోమవారం బాన్సువాడ బిజెపి ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు, తెలిపారు.కాబోయే బిజెపి శాసనసభ పక్ష నేతకు ముందుగానే హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కామారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అర్సపల్లి సాయి రెడ్డి, బాన్సువాడ మండల అధ్యక్షుడు గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా, నాయకులు ప్లానర్ విట్టల్ రెడ్డి, తేలు కుంట్ల శ్రీధర్, మామిళ్ల రాజు, తదితరులు, పాల్గొన్నారు.

## 13న బాన్సువాడ నియోజకవర్గ ఆత్మీయ బారాసపార్టీ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

మాజీ మంత్రివర్యులు, మాజీ శాసన సభాపతి,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో డిసెంబర్ 13 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు బీర్కూర్ రోడ్, సోమేశ్వర్ చౌరస్తా,ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ ఆవరణలో బాన్సువాడ నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,బారాస పార్టీ నాయకులు, కార్యకర్తలతో బాన్సువాడ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించనున్నట్లు ఆయన వ్యక్తిగత సహాయకులు రెడ్డిపల్లి భగవాన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అందుకని బాన్సువాడ నియోజకవర్గం లోని బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, 100 ఓటర్ల ఇన్చార్జ్లతో పాటు అభిమానులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అందరూ సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

TIMES OF VARTHA (12-12-23)ff_times of varha main (13-2).qxd 12/12/2023 5:58 AM Page 4



# "గ్రీవెన్స్ డే" దరఖాస్తులు సత్వర పరిష్కారం

### 953 దరఖాస్తులు పరిష్కారం
### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



"గ్రీవెన్స్ డే"లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వైరా మండలం జింకలగూడెం, తాటిపుడి గ్రామంకు చెందిన ఎస్.కె. లాల్‌బీ తన సదరన్ సర్టిఫికేట్‌లో ఫోటో, ప్రభుత్వ అధికారుల సంతకాలు ప్రింటు కాలేదని సరిచేయించగలరని, తనకు ట్రైసైకిల్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి బిసి, ఎస్సి కాలనీకి చెందిన కొప్పుల వెంకటరామిరెడ్డి తన కుమార్తె కొప్పుల రమాదేవికి మార్చి, 2023లో వివాహం అయినందున రేషన్ కార్డులో తన కూతురు పేరును తొలగించగలరని కోరగా, కుమార్తెకు బదులుగా తన భార్య కొప్పుల జానకీ పేరును తొలగించారని అట్టి తప్పిదంను సరిచేయ గలరని సమర్పించిన దరఖాస్తును, కల్లూరుకు చెందిన టి. శీరీష రేషన్ నియామక పరీక్షలో తనకు అన్యాయం జరిగిందని, తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థిని ఎంపిక చేయడం జరిగిందని, తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం పడమటి తండాకు చెందిన బి. పద్మకుమారి తన కుమార్తె భూక్యా శ్రీలేఖకు మే, 2023న వివాహం జరిగినదని, కళ్యాణలక్ష్మీ మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తిరుమలాయపాలెం తహశీల్దారును ఆదేశించారు. ఖమ్మం నగరం రమణగుట్టకు చెందిన జి. నాగేంద్ర తనకు గల రెండు గదుల ఇంటికి రూ. 322 లు ఇంటిపన్ను చెల్లించడం జరిగేదని, నగరపాలక సంస్థ వారు మరల రూ. 32,299లు ట్యాక్స్ కట్టాలని తెలిపారని, విచారణ చేసి అట్టి ఇంటి పన్ను తగ్గించగలరని సమర్పించిన దరఖాస్తును నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరం రిక్కాబజర్‌కు చెందిన దుగ్గిరాల వెంకన్న తన మనవరాలు ఉష్శ్రీ కి తండ్రి లేడని, ఎలాంటి ఆధారం లేదని తనకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లికి చెందిన పఠన్ పాషా తన కాళ్ళు చేతులు పడిపోయినానని ఏ జీవనాధారం లేదని తనకు పెన్షన్ మంజూరు కావడం జరిగిందని కాని పెన్షన్ జమ కావడం లేదని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. తన ఆరోగ్యం బాగు లేనందున చికిత్స చేయించాలని కోరగా, వెంటనే స్పందించిన కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డిసిహెచ్ఎస్ లను చర్యలకై ఆదేశించగా, అంబులెన్స్ రప్పించి, ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కు తరలించడం జరిగింది. పిడిఎస్‌యు ప్రతినిధి బృందం పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విడుదల చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. తల్లాడ మండలం మల్లవరం గ్రామంకు చెందిన దుగ్గిదేవర సామ్రాజ్యం మల్లవరం సర్వేనెం. 525/అ నందు 8 ఎకరాల భూమికి ఎన్‌ఓసి ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును, పెనుబల్లి మండలం చింతగూడెంకు చెందిన కొమ్ముర‌మేష్ చింతగూడెం సర్వేనెం. 71/5 0.20 కుంటల భూమికి 1984లో పట్టా ఇవ్వడం జరిగినదని, ప్రభుత్వం స్వాధీనపర్చుకోవడం జరిగిందని, తిరిగి తనకు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించారు. ఇప్పటివరకు 1,262 దరఖాస్తులు రాగా, 953 దరఖాస్తులు పరిష్కరించినట్లు, 219 దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా, 90 దరఖాస్తులు పరిష్కారానికి ఇతర సంబంధిత శాఖలకు ఫార్వార్డ్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఫార్వార్డ్ చేసిన దరఖాస్తుల పరిస్థితిని పర్యవేక్షించాలని ఆయన అన్నారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జై జవాన్ జై కిసాన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జై జవాన్ జై కిసాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్ద రామ్ మందిర్ బ్రహ్మపురి లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ కృపాల్ సింగ్ సభాధ్యక్షత వహించారు. సైనికులు, రైతులు దేశానికి వెన్నుముక వంటి వారని వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు. సైనికులు డిసోజ, సురేందర్, మోహన్, వరప్రసాద్ వీరితోపాటు రైతులు వడ్డీ ప్రతాపరెడ్డి, ఎడ్ల ఆనంద్ లను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మక్కా దేవేందర్ గుప్తా మాట్లాడుతూ దేశాన్ని కాపాడేవారు సైనికులు అయితే ప్రజలందరికీ అన్నం పెట్టేవారు రైతులని, వీరి తర్వాతే మరి ఎవరైనా అని అన్నారు. వీరిని గౌరవించడం మన సాంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండరి సత్యనారాయణ రావు, పెద్ద రామ్ మందిర్ మఠాధిపతి రామచంద్రస్వామి, గుండాటి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే దన్పాల్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాదపూర్వ కలిసి సన్మానించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ ను మర్యాద పూర్వకంగా కలసిన శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు. అనంతరం కొద్దిసేపు అర్బన్ నియోజకవర్గం సమస్యల పై చర్చించారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో మంత్రులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

మధిర పట్టణంలో మల్లాది వాసు కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకలో మల్లాది యశ్వంత్ సారిక దంప తులను ఆశీర్వదించిన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తెలంగాణ గెజి టెడ్ రాష్ట్ర అధ్యక్షురాలు వంకాయల పాటి మమత తది తరులు ఆశీర్వదించారు.

## ఘనంగా సీనియర్ రిపోర్టర్ నాగరాజు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..
### పాత్రుకేయుల బృందం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





కూకట్‌పల్లి నియోజకవర్గం సీనియర్ పాత్రికేయుడు సూర్య పేపర్ రిపోర్టర్ నాగరాజు జన్మదినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గృహం వద్ద నాగరాజు ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వార్తలను, ఇతర సమాచారాన్నీ ప్రజలకు అందించడం లో ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, దయాసాగర్, లక్ష్మణ్, ఓదెలు, శ్యామ్ సుందర్, రాము, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూ సౌత్ జోన్ ఖో ఖో టీం, హాకీ టీం క్రీడాకారుల ఎంపిక

### ముఖ్య అతిధిగా హాజరైన భారత్ హాకీ టీమ్ కోచ్ పి. మధుకర్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





జె ఎన్ టి యూ యూనివర్సిటీ లో సౌత్ జోన్ ఖో ఖో టీం క్రీడాకారులు ల ఎంపిక నిర్వహించడం జరిగింది. యూనివర్సిటీ కాలేజీ తో పాటు పలు యూనివర్సిటీ అనుబంధ కాలేజీ ల విద్యార్థులు, ఈ సెలక్ష న్ లో సుమారు 200 మంది పాల్గొన్నారు.క్రీడాకారుల ఎంపిక కు ముఖ్య అతిధిగా హాకీ భారత్ టీమ్ కోచ్ పి మధుకర్ పాల్గొన్నారు. యూనివర్సిటీ లో హాకీ టీం ఎంపిక కూడ జరిగింది.దాదాపు అన్ని కళాశాల నుండి ఎంపిక కు 50మంది క్రీడాకారులు వచ్చారు పి .మధుకర్ క్రీడాకారులను ఉదేశించి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ క్రీడాకారులు గా మీరు తయారు కావాలి అన్నారు.మట్టి లో మాణిక్యం ఉన్నట్టు మీలో కూడ గొప్ప క్రీడాకారులు లేక పోలేదు, అందుకు మీరు ఉన్న సదుపాయాలు ఉపయోగం చేసి కొని కోచ్ చెప్పిన సమయానికి వచ్చి శిక్షణ పొందితే మీకు మీరే పోటీ గా తయారు కావచ్చు అన్నారు.అనేక కళాశాల లో ఇప్పుడు కనీస వసతులు కల్పించి క్రీడాకారుల కు బాగా శిక్షణ ఇచ్చి అన్ని స్థాయి పోటీలకు మిమ్మల్ని సిద్ధం చేస్తున్నారు.సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ దిలీప్ క్రీడాకారులు ను ఉత్తేజ పరచడం లో చాల ముందు ఉంటారు. అలాంటి వారు దొరకడం మీ అదృష్టం అలాగే కాలేజీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నల్ల గొండ అశోక్ మీకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి మీకు శిక్షణ ఇవ్వడం అభినందనీయం.మీరు క్రమశిక్షణ తో శిక్షణ పొంది, యూనివర్సిటీ కీ మంచి పేరు తేవాలి అన్నారు...

# ప్రజలు కాంగ్రెస్‌కి పట్టం కట్టారు

### మూతపడిన రెండు చక్కర ఫ్యాక్టరీలను ప్రభుత్వమే తెరిపించి నడిపించాలి
### ప్రజలను మోసం చేసిన టిఆర్ఎస్ ను ఓడించి
### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జిల్లాలో గల మూతపడిన రెండు చక్కెర ఫ్యాక్టరీలను కొత్త ప్రభుత్వం తెరిపించి నడిపించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎంఎస్ గౌరవ అధ్యక్షుడు రైతు నాయకులు నాయక్ వాడి నరసయ్యతో అర్సపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో వేల్పూర్ భూమయ్య మాట్లాడారు. గత ప్రభుత్వాల వైఫల్యాలు, రైతుల ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించు కోలేనీ స్థితిలో బంగారు తెలంగాణ అంటూ ప్రజలలో మోసం మాటలతో నమ్మించి వేలాది కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న బి ఆర్ ఎస్ ను ఓడించి కాంగ్రెస్కు పట్టం కట్టి అధికారంలోకి తెచ్చారని భూమయ్య అన్నారు. కొత్త ప్రభుత్వం అనేక సభలలో చక్కెర ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తారని ఆయన అన్నారు. ఈ ప్రాంత రైతులకు చెప్పిన సందర్భాలు ఉన్నాయని ఆయన అన్నారు. చక్కెర ఫ్యాక్టరీలు నడిచిన రోజుల్లో రైతులకు కార్మికులకు మంచి ఉ పాధి సందర్భాలు ఉన్నాయని భూమయ్య అన్నారు. చెరుకు పంటను పండించిన రైతులు దాని ద్వారా వచ్చిన డబ్బులతో పిల్లల చదువులు, పెండ్లిలు, ఇండ్లు, కట్టుకొని రైతులు ఆనందంగా ఉన్న రోజులు ఆనాడు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి ఫ్యాక్టరీలు మూతపడడం మూలంగా ఒక్క వరి వైపే మొగ్గ చూపుతున్నారని, ఆరుతడి పంటల వైపు రైతులు మరలన్న చెరుకు పంట కూడా ఆరుతడి పంటనే కాబట్టి ఫ్యాక్టరీలు తెరిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందని అన్నారు. ఫ్యాక్టరీని తెరిపించాలని గతంలో రైతులు అనేకసార్లు విజ్ఞప్తులు, ఆందోళనలు నిర్వహించినా బి ఆర్ ఎస్ ప్రభుత్వ%శీ% ఏమాత్రం పట్టించు కోలేదని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఈ జిల్లాలో పాదయాత్రను జరిపిన సందర్భాలలో మూతపడిన చెరుకు ఫ్యాక్టరీలను తెరిపిస్తానని ఆయన అన్నారని గుర్తు చేశారు. చెరుకు పండించడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలో సహకార రంగంలో కొనసాగిన ఏకైక చక్కెర ఫ్యాక్టరీ ఎన్సీఎస్ఎఫ్ చెక్కర ఫ్యాక్టరీ పై ఉన్న అప్పులు మాఫీ చేసి ఫ్యాక్టరీని తెరిపించి నడిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో గౌరవ అధ్యక్షుడు నాయకుడి నరసయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, ఉపాధ్యక్షుడు టి. కృష్ణ గౌడ్, అగు ఎర్రన్న, బి. సాయిలు, గోపాల్, దండు చిన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకచక్రేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈమేరకు బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో కార్తీక మాసం సోమవారం సందర్భంగా ఆలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు.తెల్లవారు జామునుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.శివునికి ప్రీతిపాత్రమైన సోమవారం రోజున శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించగా భక్తులు విశేష సంఖ్యలో హాజరై కల్యాణాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,భక్తులు పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
12-12-2023
5

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్






2024 జనవరి 1 నాటికి 18 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న వారందరిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ బూత్ వారీగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులతో కలిసి త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డిలతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం పట్ల సీఈఓ జిల్లా కలెక్టర్లను అభినందించారు. ఇదే తరహాలో త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటినుండే అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు.ఫిబ్రవరి 2 వరకు పరిశీలన పూర్తి చేసి 8న తుది జాబితా వెలువరించాల్సి ఉంటుంది వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులతో మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్ - 2024లో భాగంగా వచ్చే జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న యువతీ, యువకులందరు ఓటర్లుగా నమోదయ్యేలా గట్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని, జనవరి 6వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆ తరువాత కూడా ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించి జనవరి 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంటుందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను 2024 ఫిబ్రవరి 2వ తేదీ వరకు పరిశీలన పూర్తి చేసి, ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలన జరిపించాలని, డూప్లికేషన్ లు లేకుండా చూడాలని, 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల వివరాలను మరోమారు సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఇంకనూ ఎక్కడైనా కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ముఖ్యంగా 1450 పైచిలుకు ఓటర్లు కలిగిన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ప్రతిపాదించాలని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ జరిగిన పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తూ, అందుకు గల కారణాలను అన్వేషించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ హబ్ గా మధిర అభివృద్ధి

## అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - మధిర

మధిర నియోజకవర్గాన్ని ఆర్గానిక్ హబ్బుగా అభివృద్ధి చేస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సోమవారం మధిర క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఓ ఐకెపి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు కూడా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగానికి మక్కువ చూపిస్తున్న క్రమంలో మధిర నియోజకవర్గంలో సేంద్రియ పంటలను ఉత్పత్తి చేయడం వల్ల రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని వివరించారు. వ్యవసాయ నిపుణులను పిలిపించి లాభసాటిగా ఉండే పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. పండించిన పంటలకు సైతం పంట పెట్టుబడికి మించి మంచి లాభాలు వచ్చే విధంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి తగిన ప్రాజెక్టును త్వరలోనే రూపొందిస్తామని వివరించారు.మానవ వనరులను వాడకపోవడం నేరం మానవ వనరులు అత్యంత బలమైనవి ఈ మానవ వనరులను వాడకపోవడం నేరమని అన్నారు. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం మానవ వనరులకు సరైన ప్రాధాన్య తీవకుండా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. మానవ వనరులను సంపదగా భావించి వారికి సరైన తర్ఫీదు ఇస్తే సంపదను సృష్టించవచ్చని వివరించారు. నియోజకవర్గంలోని మహిళలకు వివిధ రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్డిఓ అధికారులను ఆదేశించారు. కుట్టు శిక్షణ, సబ్బు తయారీ, అగర్బత్తిలు తయారీ, కొవ్వొత్తిల తయారీ, తదితర స్వయం ఉపాధి రంగాలపై అవగాహన సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్మాల్, మీడియం ఇండస్ట్రీ నిపుణులతో మహిళలకు శిక్షణ కార్యక్రమాలు ఇప్పించి వారు ఆర్థిక స్వావలంబన పొందేందుకు కృషి చేయాలన్నారు. బ్యాంకర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి వారికి రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణకు 2013లో సెంటర్కు 20 చొప్పున ఇప్పించిన మిషన్లు ఏం చేశారని అధికారులను ప్రశ్నించారు. జిల్లా కేంద్రానికి వచ్చిన మిషన్లు తుప్పు పడుతున్న క్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు 2021లో పంపిణీ చేసినట్లు అధికారులు చెప్పిన సమాధానం పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ కుట్టు మిషన్లు తెప్పించిన లక్ష్యానికి భిన్నంగా వ్యవహరించడం సరికాదన్నారు.

# కార్మికుల కు అన్యాయం జరిగితే సహించేది లేదు

## - బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

## కార్మికునికి రావలసిన రెండు నెలల జీతభత్యం ఇప్పించిన రవీసింగ్...

## కృతజ్ఞతలు తెలియజేసిన సుమిత్ కుమార్....

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రంగారెడ్డి జిల్లాలోని స్టార్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ బాబా నగర్ శివరాంపల్లి కంపెనీలో గత కొన్ని నెలలుగా పని చేస్తున్న కార్మికుడు సుమిత్ కుమార్ కంపెనీలో పనిచేస్తుండగా అనుకోకుండా కొన్ని కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది...ఆ తర్వాత కంపెనీ కాంట్రాక్టర్ రెండు నెలల జీతం ఇవ్వకపోవడంతో అతని బెదిరించి నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అని ఇబ్బంది పెట్టడం జరిగింది... కంపెనీ యజమాన్యం మరియు కాంట్రాక్టర్ అతనితో దురుసుగా మాట్లాడడం జరిగింది, కార్మికులుకు ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని స్నేహితులతో తెలుసుకొని వెంటనే మన కార్మిక నాయకుడు రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి అతనికి జరిగిన విషయం చెప్పడం జరిగింది, వెంటనే స్పందించిన రవిసింగ్ కంపెనీ కి బయలుదేరి యజమాన్యంతో, కాంట్రాక్టర్ రహీం అబ్దుల్లా తో పలుమార్లు చర్చించి కార్మికునికి రావలసిన 35 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికునికి రావలసిన రెండు నెలల జీతం 35 వేల రూపాయలు, వెంటనే కార్మికుని కుటుంబానికి ఇవ్వడం జరిగింది..ఈ సందర్భంగా కార్మికుడు సుమిత్ కుమార్ రవీసింగ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు...



కార్మికుడు సుమిత్ కుమార్ రవీసింగ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు...

# 14న ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న నిజామా బాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల జిల్లా స్థాయి సీనియర్ మహిళ, పురుషుల ఎంపికలు నిర్వహించను న్నట్లు అసోసి యేషన్ అధ్యక్ష కార్య దర్శులు మానస గణేష్, బి. శ్యామ్ తెలిపారు. ఈ ఎంపికలు ఆర్మూర్ లోని మామిడి పల్లి లో గల ఆక్స్ఫర్డ్ స్కూల్లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవు తాయన్నారు. ఈ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి ఈనెల 22 నుంచి 24 వరకు జరిగే 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా, పురుషుల బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు పంపుతామన్నారు. జిల్లా స్థాయిలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు వెంట తీసుకుని ఆర్గనైజింగ్ సెక్రెటరీ కృష్ణమూర్తికి రిపోర్ట్ చేయాలన్నారు. మిగతా వివరాల కోసం 98483 22092 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

# కన్నుల పండుగగా శత రుద్ర యాగం




టైమ్స్ అఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

లోక కళ్యానార్థం రామకృష్ణ పురం డివిజన్ రోడ్ నెంబర్ 6 లోని శ్రీ విద్యాపీఠంలో శ్రీ విద్య ఉపాసకులు పూర్ణ దీక్షాపరులు శ్రీ నారాయణం చక్రవర్తి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన శత రుద్ర యాగం మూడు రోజుల పాటు కన్నుల పండుగగా జరిగింది. మూధవ రోజు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ అభినవోద్ధండ విద్యా శంకర భారతి స్వామి ఆశీస్సులతో వేద పండితుల ఆధ్వర్యంలో శత రుద్ర హెూమం నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి శర్మ మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా లోక కల్యానార్థం కోసం 3 రోజుల పాటు శత రుద్రయాగం నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. యాగం నిర్వహించిన నారాయణం చక్రవర్తి శర్మ ను ఆయన అభినందించారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైన మాసం అని కార్తీక మాసంలో ఎవరైనా 30 రోజుల పాటు తల స్నానం చేసి మహా శివుణ్ణి ఆరాదిస్తే విశేష మైన పుణ్యం లభిస్తుందని తెలిపారు. సనాతన దర్మం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మన సంస్కృతి, సంప్రదాయాలను తూచ తప్పకుండ పాటించాలని సూచించారు. శత రుద్ర యాగంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.నేడు మంగళవారం జరగబోయే శివకళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు

# మహిళకు టికెట్ జారీచేసిన ఘటనపై విచారణ పూర్తి

## కండక్టర్ ఉద్దేశపూర్వకంగా చేయలేదని విచారణలో తేలింది

## ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రశాంతంగా అమలవుతుంది

## వివరాలు వెల్లడించిన రీజినల్ మేనేజర్ జానీరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మహిళా ప్రయాణికురాలికి టికెట్ జారీ చేసిన ఘటనపై విచారణ పూర్తయిందని నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానీరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను వెల్లడిస్తూ నిజామాబాద్ జిల్లా బోధన్ డిపో పరిధిలో మహిళలకు టికెట్ జారీ చేసిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ విచారణకు ఆదేశించారు. ఎండీ ఆదేశాలతో.. సంబంధిత కండక్టర్‌ను డిపో స్పేర్ లో ఉంచి పూర్తిస్థాయిలో ఆర్టీసీ అధికారులు విచారణ జరిపారు. నిజామాబాద్ - బోధన్ రూట్ పల్లె వెలుగు బస్సులో నిజామాబాద్ టౌన్ బస్టాండ్ వద్ద ఆదివారం ముగ్గురు ఎక్కారు. అందులో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు ఉన్నారు. పురుష ప్రయాణికుడు ముగ్గురికి బోధన్ కు టికెట్ ఇవ్వమని కండక్టర్ ను అడిగారు. రూ.30 చొప్పున ముగ్గురికి రూ.90 టికెట్ ను కండక్టర్ జారీ చేశారు. నిజామాబాద్ టౌన్ దాటిన తర్వాత పురుష ప్రయాణికుడు కండక్టర్ వద్దకు వచ్చి.. మహిళలకు ఉచితం కదా.. టికెట్ ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. ముగ్గురు పురుషులే అనుకుని టికెట్ ను జారీ చేశారని, అన్యదా భావించవద్దని కండక్టర్ సమాధానం ఇచ్చారు. వెంటనే ఆ టికెట్ ను వెనక్కి తీసుకుని పూర్తి డబ్బును తిరిగి ఇవ్వడం జరిగింది. ఈ విచారణలో కండక్టర్ ఉద్దేశపూర్వకంగా టికెట్ జారీ చేయలేదని తేలింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రశాంతంగా అమలవుతోంది. ఈ సౌకర్యంపై క్షేత్రస్థాయి సిబ్బంది అందరికీ ఇప్పటికే అవగాహన కల్పించడం జరిగింది. క్షేత్ర స్థాయిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం అని అధికారులు అన్నారు. ఈ పథకం సజావుగా అమలు అయ్యేందుకు ప్రజలందరూ సహకరించాలని సంస్థ కోరుతోందని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు.

# రైతాంగ నాయకులపై ప్రతికార చర్యలను నిలిపివేయాలి



## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి....ఎస్కేయం డిమాండ్...

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కేయం) జాతీయ సమన్వయ కమిటీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రం అందజేయాలని ఇచ్చిన దేశవ్యాప్త పిలుపుమేరకు సోమవారం బోధన్ డివిజన్ కేంద్రంలో ఆర్డీఓకు విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్కేయం నాయకులు గంగాధరప్ప, పడాలశంకర్ లు మాట్లాడుతూ.... మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని, పంటల బీమా,రైతు నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రైతాంగ ఉద్యమం సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని,నూతన విద్యుత్ విధానాన్ని వెనుకకు తీసుకోవాలని, లకింపూర్ కేరి హత్యాకాండకు బాధ్యులైన అజయ్ మిశ్రా అసిస్ మిశ్రాలపై చర్యలు తీసుకోవాలని, రైతాంగ ఉద్యమం సందర్భంగా చేసిన డిమాండ్లను మోడీ ప్రభుత్వం అమలు చేస్తామని ఆమోదించి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని రెండు సంవత్సరాలు దాటిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వంఅమలు చేయలేదు. మోడీ ఇచ్చిన హామీలను బుట్ట దాఖలు చేశాడు.తిరిగి రైతాంగం పై మరోసారి నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు.ఎస్కేయం జాతీయ నాయకుడు యద్వీర్ సింగ్ పై కేసు ఉన్నదనే కారణంగా తన ప్రయాణాన్ని అడ్డుకొని అక్రమంగా నిర్బంధించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ చర్యలు దుర్మార్గమైనవి,కక్షపూరితమైనవి,ఇలాంటి చర్యలను మోడీ ప్రభుత్వం మానుకోవాలని తక్షణం రైతాంగానికి ఇచ్చిన హామీలను తాత్సారం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ ఎస్కేఎం సమన్వయ కమిటీ నాయకులు జి.సీతారాం, వై కృష్ణ, శ్రీను,సలీం,ధ్యాకం పోశెట్టి, పోశెట్టి,రాజు,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ను డీకొట్టిన జీపు.. ఇద్దరికీ తీవ్ర గాయాలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

యూటర్న్ మలుపు వద్ద ముందుగా వెళుతున్న ట్రాక్టర్ ను రోడ్డుపై వెళుతున్న జీపు డీకొట్టడంతో జీపులో వున్న ఇద్దరికీ తీవ్ర గాయలైన ఘటన ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం గ్రామ శివారులో చోటుచేసుకొంది... వివరాలిలా ఉన్నాయి.జైతపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన ట్రాక్టర్ ఎమ్మెస్సిఫారం వద్ద గల పెట్రోల్ బంక్ లోకి డీజీల్ కోసం యూటర్న్ వద్దట్రాక్టర్ ను మలుపుతుండగా నిజామాబాదు నుంచి బోధన్ వైపు వెళుతున్న ఏపీ 25ఎఫ్ 6586 నెంబరుగల జీపు ట్రాక్టర్ వెనకాల నుండి ఢీ కొట్టింది. దీంతో జీపులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయలై ఒకరికి కాళ్ళు, చేతులు విరిగాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనలో జీపు ముందుబాగం ధ్వంసం అయింది.

# నేటి నుంచే రైతుబంధు నిధుల విడుదల..

(మొదటి పేజీ తరువాయి)..

వాటిని రైతుల ఖాతాల్లో వేయాలని సూచించారు. అన్నదాతలకు రూ.2 లక్షల రుణ మాఫీపై కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వ్యవసాయ శాఖపై సీఎం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దాదాపు మూడు గంటలపాటు నిర్వహించిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, సంబంధిత విభాగాల పనితీరు, రైతు సంక్షేమ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల మేరకు రుణ మాఫీ చేసేందుకు తగు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
12-12-2023


## ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బచ్చనబోయిన శివ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడుగా తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు బచ్చనబోయిన శివ ఎన్నికయ్యారు. ఈనెల 7 నుండి 10వ తేదీ వరకు భారతదేశ రాజధాని ఢిల్లీలో 69వ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలో జాతీయ కార్యవర్గ సభ్యులుగా శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేసినందుకు గర్వపడుతున్నాని అన్నారు. అధిష్టానం తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా నిలుస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాతీయ స్థాయి అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, విద్యార్థులందరినీ దేశభక్తి, జాతీయత భావం వైపు నడిపిస్తానని శివ చెప్పారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి....



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

చేపల వేటకు వెళ్లి ఓవ్యక్తి గల్లంతై మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకొంది.వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన అశోక్ సింగ్ పవార్ అనే 52 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి శనివారం ఠాణాకలాన్ శివారులోని డి -46 కేనాల్ చేపల వేటకు వెళ్ళాడు.అశోక్ సింగ్ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు.అయినా జాడ దొరకపోవడంతో పోలీసులకు పిర్యాదు చేశారు.ఈక్రమంలో సోమవారం అశోక్ సింగ్ డి -46 కెనాల్ లో శవమై తేలాడు.సమాచారం అందుకొన్న కుటుంబీకులు,పోలీసులుఘటన స్థలానికి చేరుకొని శవాన్ని బయటకు తీశారు. పోలీసులు శవ పంచానామా నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మానవ హక్కుల పరిరక్షణపై అవగాహన

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ పాల్గొని, బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ పౌరుడు మానవ హక్కులపైన అవగాహన కలిగి ఉండి, హక్కుల ఉల్లంఘన జరుగకుండా హక్కుల పరిరక్షణ కొరకు పాటు పడాలని పిలుపునిచ్చారు. మానవ హాసక్కులు ప్రధానంగా స్వేచ్ఛా హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు, జీవించే హక్కు, స్వాతంత్ర్యపు హక్కులను కలిగి ఉంటారని తెలిపారు.1948వ సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ మానవులందరికీ ఏ విధమైన జాతి, వర్ణ, లింగ, మత, కుల, భాష, జాతీయత వంటి తేడాలు లేకుండా ఎవరికయినా సమానమైన 30 కనీస మానవ హక్కులను గుర్తించి ఆమోదం చేశారని తెలిపారు. వీటిని అన్ని దేశాలు, అందరు ప్రజలు పాటించాలని పిలుపునిచ్చారు. వాటినే యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (యూడిహెచ్ఆర్)గా పేర్కొంటారని తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ ప్రతీ పౌరుడి బాధ్యతగా గుర్తించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, ఉపాధ్యాయ సిబ్బంది రవి, రాజేష్, వాణి, నిర్మల, స్వరూప, విజయలక్ష్మి, షౌరి, ఫిజికల్ డైరెక్టర్ స్వామి, బాలబాలికలు పాల్గొన్నారు.



## ఎడపల్లి శివారులో రైస్ మిల్లుపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు..

### పిడిఎస్ బియ్యం పట్టివేత....



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



టాస్క్ ఫోర్స్ అధికారులు దాడిచేసి ఓ రైస్ మిల్లులో రేషన్ బియ్యం తో రీసైక్లింగ్ జరుగుతున్న దందాను ఎడపల్లి మండల కేంద్రం శివారులో బట్టబయలు చేశారు. బోధన్ డివిజన్ లో కస్టమ్ మిలింగ్ కోసం రైస్ మిల్లులు రేషన్ బియ్యాన్ని తీసుకొని వాటిని తిరిగి ఎఫ్సీఐ కి అప్పగించే దందా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది.ఎఫ్సీఐ కోసం వరి దాన్యాన్ని తీసుకున్న రైస్ మిల్లులు సదరు ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకొని,ఎఫ్సీఐ కోసం పిడిఎస్ రైస్ పై ఆధారపడడం కొనసాగుతూ వస్తోంది.ఆదివారం రాత్రి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో సిఐ అంజయ్య తన సిబ్బందితో ఎడపల్లి శివారులోని శ్రీధర్మనం ఎదురుగా గల రైస్ మిల్ పై దాడి చేశారు.ఇతర ప్రాంతాల నుంచి డీసీఎం ద్వారా సేకరించిన పిడిఎస్ రైసును మిల్లులో డంపు చేస్తుండగా పక డ్బందిగా పట్టుకున్నారు.జిల్లా కేంద్రంగా పిడిఎస్ రైస్ దందా నిర్వహిస్తున్న వ్యక్తులకు సంబంధించిన బియ్యం డంప్ అవుతుండగా పట్టుకున్నారు.సుమారు 100టన్నుల బియ్యం సీజ్ చేసి రైస్ మిల్లు కూడా సీజ్ చేసేందుకు ఉన్నతా ధికారు లకు నివేదిక సమర్పిస్తామని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఇల్లీగల్ దందాపై కమిషనర్ కొరడా ఝులిపిస్తుండడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.ఇకనైనా పిడిఎస్ రిసైక్లింగ్ దందాకు చెక్ పడుతుందో లేదో వేచి చూడాలి మరి.



## కాళేశ్వరంపై విచారణకు ఆదేశిస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

### ప్రతి ప్రాజెక్టుపై సమగ్ర నివేదికకు ఆదేశం

నీటిపారుదల శాఖలో భారీ అవినీతి జరిగిందని, ప్రాజెక్టుల నిర్మాణంలో గోప్యత పాటిస్తున్నారని, రహస్య జీవోలు ఇచ్చారంటూ అనేక ఆరోపణలున్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఇకపై శాఖ పనితీరు పారదర్శకంగా ఉండాలని, సమర్థతను పెంచుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ వ్యయం, ప్రతిపాదిత ఆయకట్టు వంటి అంశాలపై సరైన అధ్యయనాలు లేకుండానే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఎత్తిపోతలకు రూ.లక్ష కోట్లను ఖర్చు చేసినా, ఆయకట్టుకు నామమాత్రంగానే సాగునీరు లభిస్తోందన్నారు. ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన 32 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి ప్రాజెక్టు కింద స్థిరీకరించిన కొత్త ఆయకట్టు, ప్రాజెక్టుల నిర్వహణకు కానున్న విద్యుత్ చార్జీల వ్యయం ఇతర అంశాలపై సమగ్ర నివేదిక కోరామన్నారు.

### ప్రాణహిత-చేవెళ్ల చేపడతాం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పెండింగ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పక్కన పెట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును మళ్లీ చేపడతామని చెప్పారు. ప్రాణహితపై తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించాలనే అంశంపై రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను సత్వరంగా పూర్తి చేస్తామని చెప్పారు. సీఎంతో పాటు, మంత్రివర్గంలో చర్చించి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల బిల్లులు విడుదల చేస్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం ప్రయత్నిస్తామని చెప్పారు. మంత్రిగా ఈ నెల 14న బాధ్యతలు స్వీకరిస్తానని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సమీక్షలో ఈఎన్‌సీలు బి.నాగేందర్ రావు, హరిరామ్, అనిల్‌కుమార్, సీఈలు హమీద్‌ఖాన్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## రద్దు సబబే..

(మొదటి పేజీ తరువాయి)..

ప్రతి నిర్ణయాన్నీ సవాలు చేయలేరని తెలిపింది. భారతదేశంలో విలీనమైన తర్వాత జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని గుర్తు చేసింది. యుద్ధ వాతావరణంలో తాత్కాలిక అవసరాల కోసమే ఆర్టికల్ 370ని తీసుకొచ్చారని వివరించింది. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హక్కులంటూ ఏవీ ఉండవని, ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఏ హక్కులు ఉంటాయో దీనికీ అంతే ఉంటాయని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 1, 370 అధికరణల ప్రకారం భారత్‌లో జమ్మూకాశ్మీర్ అంతర్భాగమేనని చెప్పింది. రాజ్యాంగ నిబంధనలు జమ్మూకాశ్మీర్‌కు కూడా వర్తిస్తాయని, ప్రత్యేకతలేవీ ఉండవని తెలిపింది. జమ్మూకాశ్మీర్ నుండి లఢక్‌ను వేరు చేసి కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చాలన్న నిర్ణయాన్ని కూడా సుప్రీంకోర్టు సమర్ధించింది. రాజ్యాంగంలోని నిబంధనలను అమలు చేయడానికి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి అవసరం లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఏదైనా ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చవచ్చా లేదా అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానమేమీ లేదని వ్యాఖ్యానించింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని, వచ్చే సంవత్సరం సెప్టెంబర్ 30వ తేదీ లోగా ఎన్నికలు నిర్వహించాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ 2019 ఆగస్ట్ ఐదవ తేదీన పార్లమెంట్ నిర్ణయం తీసుకుంది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో 23 పిటిషన్లు దాఖల య్యాయి. వీటిపై ధర్మాసనం ఆగస్ట్ 2 నుండి సుదీర్ఘంగా విచారణ జరిపింది. సెప్టెంబర్ ఐదున తీర్పున రిజర్వ్ చేసిన న్యాయస్థానం సోమవారం దానిని వెలువరించింది.

## మూసాపేట్‌లో బిఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్రీతం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూసాపేట డివిజన్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్,డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు స్థానిక ప్రజలందరూ ఏకతాటిపై బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని అన్నారు. డివిజన్లో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సతీష్ గౌడ్ ,నరసింహ యాదవ్, ముందడీ శ్రీనివాసరావు,జూపల్లి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్, డివిజన్ అద్యక్షులు అంబటి శ్రీనివాస్ , ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్,తూము కొండల్, తదితరులు పాల్గొన్నారు..

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలి..

(మొదటి పేజీ తరువాయి)..

సాగనంపారు. అలాగే తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేసీఆర్‌ను కలిసి మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సర్జరీ విజయవంతమైందని డాక్టర్లు తనకు చెప్పినట్టు భట్టి మీడియాతో అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ మాజీ మంత్రులు పి.సబితాఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్, గంగుల కమలాకర్, చామకూర మల్లారెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు ప్రముఖ సినీనటుడు ప్రకాశ్‌రాజ్, బీఎస్పీ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, కేసీఆర్‌ను పరామర్శించి, క్షేమసమాచారం తెలుసుకున్నారు. గురువారం రాత్రి ఎర్రవల్లి ఫార్మ్‌హౌజ్ బాత్‌రూంలో జారిపడటంతో కేసీఆర్ ఎడమ తుంటికి తీవ్రగాయమైన సంగతి తెలిసిందే. సోమాజిగూడలోని యశోద ఆస్పత్రి డాక్టర్లు ఆయనకు శుక్రవారం రాత్రి తుంటిమార్పిడికి ఆపరేషన్ చేశారు. ప్రస్తుతం కేసీఆర్ గత మూడు రోజులుగా ఆస్పత్రిలో ఉంటూ చికిత్స తీసుకుంటున్నారు.

**పరామర్శల వెల్లువ :** మాజీ సీఎం కేసీఆర్‌కు రాజకీయ నాయకులు, సినిమా పరిశ్రమ నుంచి సోమవారం పరామర్శల వెల్లువ కొనసాగింది. చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను మెగాస్టార్ చిరంజీవి పరామర్శించారు. కేసీఆర్‌ను ఉత్సాహ పరిచే ప్రయత్నం చేశారు. సినిమా పరిశ్రమ పరిస్థితి గురించి చిరంజీవిని అడగ్గా, బాగుందని ఆయన సమాధానమిచ్చారు. కేటీఆర్, కవితతోనూ చిరంజీవి మాట్లాడారు. అలాగే భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్, ఎన్టీవీ చైర్మెన్ నరేన్‌చౌదరి సైతం పరామర్శించినవారిలో ఉన్నారు.

**కేటీఆర్‌తో మాట్లాడిన గవర్నర్ :** కేసీఆర్ ఆరోగ్యం గురించి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ కేటీఆర్‌తో ఫోన్లో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రొటెంస్పీకర్ ప్రమాణం సందర్భంగా కూడా మాజీ మంత్రి హరీశ్‌రావుతో కేసీఆర్ ఆరోగ్యపరిస్థితి గురించి అడిగితెలుసుకున్నారు.

## ఘనంగా గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాథ్ దుస్గే జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన గొందళి సమాజ్ సంఘం సభ్యులు..





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఏక్నాథ్ దుస్గే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గొందళి సమాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన గొందళి సమాజ్ సంఘం సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుని దీవెనలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పి. సంజయ్, జి.దత్తురావు, పి.విజయకుమార్, జి.దేవదాస్ జి. అశోక్,యు.సర్వేశ్వర్, పి.రాజు, యు.వినాయక్, పి.యోగేశ్వర్ పీ.నర్సింగ్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది : జగదీశ్వర్ గౌడ్

### కొలువు దీరిన రెండు రోజులకే రెండు గ్యారంటీ లు అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు... జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం పై మహిళల విశేష స్పందన, చందానగర్ బస్ స్టాప్ వద్ద మహిళలకు స్వీట్స్ పంచడం జరిగింది, ఈకార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్,అల్వాల్ భాస్కర్, పల్నాటి అశోక్, జితేందర్, బొట్టు శ్రీను, వినోద్, నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
12-12-2023


# మధిరలో ఇందిర డైరీ ప్రాజెక్టుకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)..



వందలాది మందికి ఉపాధి కలగనుంది. నిత్యం నాలుగు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి చేసే పరిశ్రమగా ఇందిరా డైరీ ఏర్పాటుకు భారీ ప్రణాళికలను భట్టి విక్రమార్క రూపొందిస్తున్నారు. అమూల్ కంపెనీకి మించి ఇందిరా డైరీని పెద్ద పరిశ్రమగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాజెక్టును మొదలు పెడుతున్నారు. డి ఆర్ డి ఓ, ఐకేపీ అధికారులతో సమీక్షా ఇందిర డైరీ ఏర్పాటు కోసం మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జిల్లా డిఆర్డిఓ ఎం విద్య చందన, డిపిఎంలు శ్రీనివాస్, దర్గయ్య, ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఈ ప్రాజెక్టు అమలుకు దశ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్వాక్రా గ్రూపులో ఉన్న 53 వేల మంది మహిళలను పాడి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఐకెపి శాఖ చాల విలువైనదని రోటీన్ పరిపాలన కోసం పెట్టిన శాఖ కాదని ఉపోద్ఘాతం చేశారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ఆర్థిక స్వావలంబన పొందే విధంగా, స్వయం ఉపాధి రంగాల్లో రాణించే విధంగా ఐకెపి అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్తుకు కావలసిన ఆర్థిక వనరులను మహిళలు కల్పిస్తే రాష్ట్ర భవిష్యత్తు జరుగుతుందన్నారు. సంపద సృష్టించాలి అన్న ఆలోచనతో పని విధానం ఉండాలని అధికారులకు నిర్దేశించారు. నియోజకవర్గంలో ఇందిరా డైరీ ఏర్పాటుకు 2013-14 సంవత్సరంలో శ్రీకారం చుట్టినప్పటికీ రాష్ట్ర పునర్విభజన వల్ల పెండింగ్ పడిందన్నారు ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని వివరించారు. డ్వాక్రా గ్రూపు లో ఉన్న మహిళలకు పాడి గేదెలు ఇప్పించి వారి నుంచి పాల సేకరణ ఇందిర డైరీ చేస్తుందన్నారు. సేకరించిన పాలను మార్కెట్ చేయడంతో పాటు మిగిలిన పాలతో తయారు చేసే ప్రతి ప్రోడక్ట్ ను ఉత్పత్తి చేస్తారని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అమూల్ కంపెనీకి మించి ఇందిరా డైరీ ఉంటుందన్నారు. ఇందిరా డైరీలో ఉండే సభ్యులకు పాల ఉత్పత్తితో వచ్చే ఆదాయంతో పాటు పరిశ్రమలో వచ్చే లాభాల్లో వాటాదారులుగా చేర్చుతామన్నారు అదేవిధంగా వ్యవసాయం పైన అవగాహన, ఆధారపడి ఉన్న నిరుద్యోగులకు సైతం ఈ పరిశ్రమలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తామని వివరించారు. పాడి ఉత్పత్తి కోసం పశువులకు కావలసిన పచ్చి గడ్డి, ఎండు గడ్డి, దాణా ను మహిళా రైతులకు ఇంటింటికి వెళ్లి సరఫరా చేయడానికి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఒక్కో మండలాన్ని నాలుగు బ్లాకులుగా విభజన చేసి నిరుద్యోగ యువతకు రుణాలు ఇచ్చి వాహనాలు, గడ్డి కటింగ్ మిషన్స్, దాణా మిక్సింగ్ మిషిన్లు సమకూర్చుతామన్నారు. అదే విధంగా పాడి పశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు ప్రతి మండలంలో వెటర్నరీ అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు డాక్టర్లను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా పాడీ గేదెలకు వ్యాక్సినేషన్ తో పాటు వైద్య పరీక్షలు చేయిస్తామన్నారు. పాడి గేదెలు జబ్బు పడ్డప్పుడు రైతులు ఫోన్ చేస్తే 108 తరహాలోనే వెటర్నరీ అంబులెన్సులో వాటి వద్దకు వెళ్లి వైద్యం అందించే విధంగా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పర్యవేక్షణకు డిఆర్డిఓ నుంచి ప్రత్యేక అధికారిని నియామకం చేసి పురోగతి స్థితిగతులపై ప్రతివారం సమీక్ష చేస్తానన్నారు. ఈ ప్రాజెక్టు అమలు లక్ష్యాల కనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ ప్రాజెక్టును తొలుత పైలెట్ ప్రాజెక్టుగా మధిరలో ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని చెప్పారు.

# రాష్ట్రంలోనే భువనగిరిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**భువనగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా**
**అన్నదాతలకు ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూనే వారితో మమేకమౌతా**
**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





భువనగిరి నియోజకవర్గం ప్రజలు కొన్ని సంవత్సరాల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులతో కలిసి కృషి చేయడమే గాక, పట్టణంలోనీ క్రీడాభివృద్ధి కోసం స్టేడియంలో త్వరలో నిర్మిస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అంతే గాక భువనగిరి పట్టణ ప్రజలు, వ్యాపారస్తుల సౌలభ్యం కోసం చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా మిగిలి ఉన్న అసంపూర్తి పనులను పూర్తి చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తానని అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటైన రోజే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సోనియమ్మ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం కోసం తొలి సంతకం చేశారని,అందులో భాగంగా ముందుగా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల చేయూత పథకాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే తో కలిసి భువనగిరి బస్ స్టాండులో మహిళలకు, విద్యార్థినులకు, ట్రాన్స్జెండర్లకు ఉచితంగా ఆర్.టి.సి. బస్సులలో ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన అధికారులు మహిళలతో కలిసి ప్రయాణం చేశారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల పెంపుచేయూత పథకాన్ని ప్రారంభిస్తూ బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారు లను వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన ఆరు గ్యారెంటీల పథకాలలో రెండో రోజే మహాలక్ష్మి, చేయూత రెండు గ్యారెంటీల కార్యక్రమాలను అమలు చేసుకున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు మేలు చేసే పథకమని, ఇందులో 1672 రకాల వైద్య సేవలు పేద రోగులకు అందుతా యని వివరించారు. ముఖ్యంగా ఎంతో శ్రమ తో కుటుంబాల ను పోషిస్తున్న మహిళలకు, ఉపయోగపడుతున్నాయనిన్నారు. ఆధునిక వైద్య రంగంలో ఇంకా మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వైద్య రంగంపై పూర్తి స్థాయి ఆలోచనలు చేసి మండల పరిధిలో కూడా పేదలకు ఆరోగ్య సేవలు అందించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడు తూ... జిల్లాలో మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభిం చుకున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల పరిమితిని 10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఆర్.టి.సి బస్సులలో మహిళలకు, విద్యార్థినులకు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత ప్రయాణం కల్పించినందున అందరూ ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చిన్నా నాయక్ వివరిస్తూ... రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఆహార భద్రత కార్డు కలిగిన వారికి, వారి కుటుంబ సభ్యులకు వర్తిస్తుందని, ఆరోగ్య మిత్ర ద్వారా వీరికి వైద్య సలహాలు అందించడం జరుగుతుందని, జిల్లాలో 25 ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులలో సేవలందించడం జరుగుతుందని, భువనగిరి, చౌటుప్పల్, ఆలేరులో , భువనగిరి ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ల లో కిడ్నీ రోగులకు సేవలందిస్తున్నామని తెలిపారు, ఇప్పటివరకు7973 కిడ్నీ రోగులకు సేవలందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, భువనగిరి ఎంపిపి నరాల నిర్మల, టిపిసిసి ప్రధాన కార్యదర్శి భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతన ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ వీరపాక నరసింహ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాంగిర్, దాకూరి సురేష్, జడ్పిటిసిలు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో ఎమ్మెల్యే నాగరాజు విజయోత్సవ ర్యాలీ

**భారీ సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, అభిమానులు**
**ఐనవోలు మల్లన్న స్వామి వారికి ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు**





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించి, అసెంబ్లీలో కె.ఆర్ నాగరాజు ప్రమాణస్వీకారం చేసి, సోమవారం నియోజకవర్గంలో విజయోత్సవ ర్యాలీలో బాగంగా ఐనవోలు మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో స్వామి వారి శేష వస్త్రాలను, స్వామివారి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహుకరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు తెలంగాణ ప్రదాత, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలలోని మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ-రాజేశ్వరరావు, మాజీ ఎం.పి సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, వెంకట నరసయ్య రెడ్డి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10లక్షల పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజువరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పట్టణ కేంద్రంలో సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు విజయోత్సవ ర్యాలీలో బాగంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీగా వర్ధన్నపేట గడ్డ మీద అడుగు పెట్టి అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి, నివాళుర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన మీ అందరికీ ఎల్ల వేళలా అందుబాటులో ఉండి, మీ సమస్యలను పరిష్కరిస్తూ, నిరంతరం వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారెంటీ పథకాలలోని రాజీవ్ ఆరోగ్యశ్రీ పేదల వైద్య సదుపాయంకోసం ప్రవేశపెట్టిన రూ.10 లక్షలు రూపాయల పథకాన్ని ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ, మున్సిపల్ కమిషనర్ జోనా, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వరంగల్ జిల్లా డిఎంహెచ్ఓ వెంకటరమణ, హాస్పటల్ సూపరింటెండెంట్ నరసింహస్వామి, డాక్టర్లు బృందం, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే నాగరాజు గెలుపునకు శివాలయంలో తలనీలాలు సమర్పించిన కాంగ్రెస్ కార్యకర్త**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన లెల్లెల యాకనాధం అనే కాంగ్రెస్ కార్యకర్త సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తమ ప్రియతమ నాయకుడు కె.ఆర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గెలుపొంది, విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంగా యాకనాధం తన తలనీలాలను స్వామివారికి సమర్పించి, తన అభిమానాన్ని చాటాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరి, ఎమ్మెల్యేగా నాగరాజు గెలిస్తే స్వామివారికి తన తలనీలాలు సమర్పించి, గుండు గీఇంచుకుంటానని మొక్కుకున్నానని తెలిపారు.

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్... జనార్దన్‌రెడ్డి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)..



గవర్నర్ తదుపరి చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. రాజీనామాకు ముందు సీఎం రేవంత్‌రెడ్డిని జనార్ధన్‌రెడ్డి కలిశారు. కమిషన్‌కు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలిసింది. ఈ భేటీ ముగిసిన వెంటనే జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేయడం గమనార్హం.

## దిగజారిన ప్రతిష్ట

ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియామకాల విషయంలో టీఎస్‌పీఎస్సీ జాతీయ స్థాయిలో ఘనత సాధించింది. పలు రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచింది. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుల స్వీకరణ, పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన తదితర ప్రక్రియలన్నీ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి చేస్తూ విజయవంతంగా దూసుకెళ్లింది. 2021 మే 21వ తేదీన టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బాధ్యతలు జనార్ధన్‌రెడ్డి స్వీకరించారు. ఆ తర్వాత నూతన జోనల్ విధానం అమలు నేపథ్యంలో ఉద్యోగ ప్రకటనల జారీలో జాప్యం జరిగింది. అయితే గతేడాది ఏప్రిల్ నుంచి క్రమంగా ఆ ప్రక్రియ ఊపందుకుంది. అత్యంత ఎక్కువ సంఖ్యలో 503 ఉద్యోగాలతో గ్రూప్--1 నియామకాల ప్రకటన జారీ చేసి రికార్డు సృష్టించింది. ఆ తర్వాత వరుసగా దాదాపు 30 వేల ఉద్యోగాలకు నెలల వ్యవధిలోనే ప్రకటలు జారీ చేస్తూ వచ్చింది. పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి పూనుకోవడంతో ఇంటిదొంగలు తయారయ్యారు. గ్రూప్-1 సహా పలు ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంతో టీఎస్‌పీఎస్సీ పరపతి ఒక్కసారిగా దిగజారింది. పోలీసుల కేసులు, పలువురు ఉద్యోగులు జైలుపాలు కావడం, అప్పటికే నిర్వహించిన పరీక్షల రద్దు తదితరాలన్నీ కమిషన్ స్థాయిని పూర్తిగా దిగజార్చాయి. ఈ నేపథ్యంలోనే చైర్మన్‌ను, సభ్యులను మార్చాలంటూ నిరుద్యోగులు ఒత్తిడి తెచ్చారు. క్రమంగా పరిస్థితులు కాస్త సద్దుమణగడం, పరీక్షల పునర్ నిర్వహణ తేదీలు ప్రకటించడంతో నిరుద్యోగులు సన్నద్ధతపై దృష్టి పెట్టారు. జనార్ధన్‌రెడ్డి వెటర్నరీ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1990లో గ్రూప్-1 అధికారిగా నియమితులయ్యారు. 1996లో కన్ఫర్డ్ ఐఏఎస్‌గా పదోన్నతి పొందారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలన, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ, వ్యవసాయ శాఖల్లో కీలక హోదాల్లో పనిచేశారు. వాటర్ బోర్డు, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా సేవలందించారు. అత్యంత నిజాయితీ గల అధికారిగా పేరుంది. ఈ నేపథ్యంలోనే గత ప్రభుత్వం ఆయన్ను టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. ప్రస్తుతం ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారని అంటున్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డులో ప్రస్తుతం ఐదురుగు సభ్యులున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
12-12-2023


# రెండో టీ20 మ్యాచ్ కూడా సందేహమే!

భారత క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పర్యటన ఆశించిన స్థాయిలో ప్రారంభం కాలేదు. దక్షిణాఫ్రికా-భారత్‌ల మధ్య డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ స్టేడియంలో జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా వేయకుండానే రద్దయింది. ఇప్పుడు రెండో మ్యాచ్‌కి ఇరు జట్లు సిద్ధమయ్యాయి. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య డిసెంబర్ 12వ తేదీ మంగళవారం గెబారాలోని సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ కూడా జరగడం అనుమానమేనని తెలుస్తోంది. టాస్ కుదరకపోవడంతో డర్బన్‌లో జరగాల్సిన మ్యాచ్‌ను రద్దు చేశారు. ఇది అభిమానులను నిరాశకు గురి చేసింది. ఇప్పుడు మంగళవారం జరగనున్న రెండో టీ20కి కూడా వర్షం అంతరాయం కలుగుతుందని సమాచారం. భారత్-ఆఫ్రికా రెండో టీ20 మ్యాచ్ రోజు. వర్షం పడే అవకాశం 45 శాతం ఉంది. అయితే, మరికొద్ది నెలల్లో టీ20 ప్రపంచకప్ రానున్న నేపథ్యంలో ఆటగాళ్లకు ఇది పెద్ద దెబ్బగా మారనుంది. భారతదేశం దక్షిణాఫ్రికా 2వ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. డిస్నీ హాట్‌స్టార్ మ్యాచ్‌లను ఆన్‌లైన్‌లో ఉచితంగా చూడొచ్చు. భారత్ వర్సెస్ సౌతాఫ్రికా రెండో టీ20 మ్యాచ్ భారత కాలమాణం ప్రకారంర రాత్రి 8:30 గంటలకు ప్రారంభం కానుంది. రెండు టీ20 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నందున రెండు మ్యాచ్‌లు గెలిచిన జట్టు సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది.



### భారత టీ20 జట్టు:

యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్). వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్.

ఇప్పటివరకు, దక్షిణాఫ్రికా మరియు భారతదేశం మధ్య 25 20 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగాయి, వీటిలో టీం ఇండియా 13 మరియు దక్షిణాఫ్రికా 10 గెలిచాయి, 2 మ్యాచ్‌లు ఫలితం లేకుండానే ఉన్నాయి. దక్షిణాఫ్రికా మైదానంలో ఇరు జట్ల మధ్య 8 మ్యాచ్‌లు జరగగా, అందులో భారత జట్టు 5, ప్రొటీస్ 2 మ్యాచ్‌లు గెలిచాయి. గతేడాది ప్రొటీస్ గడ్డపై జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది.

# పింక్ బాల్ టెస్టుల నిర్వహణపై బీసీసీఐ అనాసక్తి

ఇకపై భారత్‌లో డే-నైట్ టెస్టు మ్యాచ్‌లు జరగడం అనుమానమే. పింక్ బాల్‌తో డే-నైట్ టెస్ట్ మ్యాచ్ ఆడడం మనకు తెలిసిందే. ఇకపై ఈ మ్యాచ్‌లను భారత మైదానంలో నిర్వహణపై భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకున్నట్లు వస్తున్నాయి. %దీజజ×% ఇకపై డొమెస్టిక్ సీజన్‌లో పురుషుల క్రికెట్ లేదా మహిళల ఈవెంట్‌లలో డే-నైట్ టెస్ట్ మ్యాచ్‌ను నిర్వహించదు. పింక్ బాల్ టెస్టుల నిర్వహణపై బీసీసీఐ ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. నివేదిక ప్రకారం, బీసీసీఐ సెక్రటరీ జైషా విలేకరులతో మాట్లాడుతూ పింక్ బాల్ టెస్ట్‌పై భారత బోర్డు ఆసక్తి చూపడం లేదని, ఇది 4 లేదా 5 రోజులకు బదులుగా 2 నుంచి 3 రోజుల్లో ముగుస్తుందని చెప్పుకొచ్చారు. పింక్ బాల్ టెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీసీసీఐ అన్ని విధాలా కృషి చేసిందని జైషా అన్నారు. ఇప్పటివరకు గులాబీ బంతితో ఆడిన టెస్టులన్నీ కేవలం 2-3 రోజుల్లోనే ముగిశాయి. ప్రజలు 4 నుంచి 5 రోజుల పాటు టెస్ట్ మ్యాచ్‌లను చూడటానికి ఇష్టపడతారు. కానీ, అది త్వరగా ముగుస్తుంది. దీంతో భారత్‌లో దీన్ని నిలిపివేయాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. పింక్ బాల్ టెస్ట్ చివరిగా ఆస్ట్రేలియాలో నిర్వహించారు. ఆ తర్వాత మరే ఇతర దేశం దీనికి ఆతిథ్యం ఇవ్వలేదు. టీమ్ ఇండియా ఇప్పటివరకు 4 పింక్ బాల్ టెస్టులు ఆడగా, 3 గెలిచింది. ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. బెంగళూరు ఎం. చిన్నస్వామి స్టేడియంలో శ్రీలంకతో భారత్ చివరి పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ ఆడింది. అది కూడా 3 రోజుల్లో ముగిసింది. భారత మహిళల క్రికెట్ జట్టు 2021లో ఆస్ట్రేలియాతో ఇప్పటివరకు ఒకే ఒక్క పింక్ బాల్ టెస్టు ఆడింది. క్వీన్స్‌లాండ్‌లో జరిగిన టెస్టు డ్రాగా ముగిసింది. బీసీసీఐ సెక్రటరీ చేసిన ఈ ప్రకటన తర్వాత టీమ్‌ఇండియా పింక్ బాల్‌తో టెస్టు మ్యాచ్ ఆడడం అనుమానంగా మారింది. ప్రస్తుతం భారత పురుషుల జట్టు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. అక్కడ డిసెంబర్ 26 నుంచి 2 టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ రెండు టెస్టులు ఎర్ర బంతితో నిర్వహించనున్నారు.



## పీక్స్‌కు చేరిన పాక్ ఆటగాడి సెలబ్రేషన్స్

భారత్ వర్సెస్ పాకిస్థాన్ క్రికెట్ పోటీ ఏ స్థాయిలో ఆడినా ఎప్పుడూ ఉత్కంఠగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆదివారం జరిగిన అండర్-19 ఆసియా కప్ 2023 మ్యాచ్‌లో ఇరుజట్లు తలపడ్డాయి. అండర్-19 ఆసియా కప్ ఐదవ మ్యాచ్ దుబాయ్‌లో జరిగింది. ఇందులో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో భారత్ ని ఓడించింది. ఈ టోర్నీలో టీమిండియాకు ఇదే తొలి ఓటమి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఉదయ్ సహారన్ సారథ్యంలోని భారత జట్టుకు శుభారంభం లభించలేదు. దీంతో ఆ జట్టు స్కోరు 46 వద్ద రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఆదర్శ్ సింగ్ (62), సహారన్ (60), సచిన్ దాస్ (58) అర్ధ సెంచరీలతో భారత్ 9 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 47 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పాక్ తరఫున అజాన్ అవైస్ అద్భుత సెంచరీ ఆడాడు. అతను 130 బంతుల్లో పది ఫోర్లతో అజేయంగా 105 పరుగులు చేశాడు. భారత్‌పై పాకిస్థాన్ అద్భుత విజయంపై ట్విట్టర్‌లో విపరీతమైన స్పందన వస్తోంది. అయితే, ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ పేసర్ మహ్మద్ జీషాన్ దూకుడైన సెలబ్రేషన్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరలవుతోంది. పాక్ వికెట్ కీపర్ సాద్ బేగ్ చేతుల్లోకి బంతి చేరడంతో భారత బ్యాటర్ రుద్ర పటేల్ పెవిలియన్ చేరాల్సి వచ్చింది.



పాకిస్తాన్ పేసర్ ఈ వికెట్‌తో చాలా ఉప్పొంగిపోయాడు. అయితే, అతని భావోద్వేగంతో సెలబ్రేషన్స్ పీక్స్‌కి చేరాయి. 12వ ఓవర్లో ఈ ఘటన చోటుచేసుకుంది. రుద్ర కవర్స్ ద్వారా బంతిని కొట్టాలని చూశాడు. కానీ భారత స్టార్ బ్యాట్‌ను ముద్దాడిన తర్వాత బంతి వికెట్ కీపర్ చేతుల్లోకి చేరింది.

పాకిస్థాన్ 19 ప్లేయింగ్ : షామిల్ హుస్సేన్, షాజైబ్ ఖాన్, అజాన్ అవైస్, సాద్ బేగ్(కీపర్/కెప్టెన్), మహ్మద్ జీషన్, మహ్మద్ రియాజుల్లా, తయ్యబ్ ఆరిఫ్, అరాఫత్ మిన్హాస్, అలీ అస్ఫంద్, అమీర్ హసన్, ఉబైద్ షా.

ఇండియా 19 ప్లేయింగ్ : ఆదర్శ్ సింగ్, అర్షిన్ కులకర్ణి, రుద్ర పటేల్, ఉదయ్ సహారన్ (కెప్టెన్), ముషీర్ ఖాన్, సచిన్ దాస్, అరవెల్లి అవనీష్ (కీపర్), సౌమీ పాండే, మురుగన్ అభిషేక్, రాజ్ లింబాని , నమన్ తివారీ.

# రోహిత్ గాయం మానేదెన్నడో?




కొన్ని గాయాలు త్వరగా నయం అవుతాయి. మరికొన్ని ఎక్కువ కాలం మానకుండా ఇబ్బంది పెడుతుంటాయి. టీమ్ ఇండియాకు తగిలిన గాయం అంత తేలికగా మానడం లేదు. 2023 సంవత్సరంలో భారత క్రికెట్ జట్టుకు చాలా దెబ్బలే తగిలాయి. ముఖ్యంగా ఈ సంవత్సరం %వాణ×% ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమికి సంబంధం ఉంది. భారత జట్టు ఏడాది పొడవునా మెరుగైన క్రికెట్‌ను ప్రదర్శించిందనడంలో సందేహం లేదు. కానీ, ప్రపంచకప్ సమయానికి వచ్చేసరికి పరాభవాలతో ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశపరుస్తూనే ఉంటుంది. ఆ క్షణం గురించి ఆలోచిస్తే, భారత క్రికెటర్లు కూడా ప్రపంచ ఛాంపియన్‌లుగా మారనప్పుడు, ఏడాది పొడవునా మెరుగైన క్రికెట్ ఆడటం వల్ల ప్రయోజనం ఏమిటని తమను తాము ప్రశ్నించుకుంటారు. ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో అజేయంగా నిలిచి టీం ఇండియా ఫైనల్స్‌కు చేరుకుంది. ప్రపంచకప్ ట్రోఫీని చేజిక్కించుకుంటారని అందరూ భావించారు. ఆస్ట్రేలియా లాంటి టోర్నీ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టులో కూడా భారత ఆటగాళ్ల భయం కనిపించింది. కానీ, టోర్నీ అంతటా చూపిన ఆకర్షణీయ ప్రదర్శనను ఫైనల్‌లో భారత్ నిలబెట్టుకోలేకపోయింది. ఫలితంగా ఆస్ట్రేలియా మరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించేందుకు మార్గం సుగమమైంది. ఈ భారీ ఓటమి బాధను భరించడం అంత సులువు కాదు. భారత ఆటగాళ్ల ముఖాల్లో ఇది స్పష్టంగా కనిపించింది. ఈ నొప్పి ముఖ్యంగా ఆటగాళ్లకు మరింత బాధాకరంగా ఉంది. వారి కెరీర్‌లో ఇది చివరి ప్రపంచ కప్ కావచ్చు. వచ్చే ప్రపంచకప్‌లో ఆడని ఆటగాళ్ల గురించి మాట్లాడితే.. వయసు మాత్రమే కాదు, ఫిట్‌నెస్ కూడా ఇక్కడ పెద్ద అంశంగా మారింది. ఇటు వంటి ఆటగాళ్లలో అతిపెద్ద పేరు కెప్టెన్ రోహిత్ శర్మ. తన కెప్టెన్సీలో ఈసారి భారత్‌ను ప్రపంచ ఛాంపియన్‌గా మార్చే సువర్ణావ కాశాన్ని కలిగి ఉన్నాడు. కానీ, అలా చేయలేకపో యినందుకు బాధపడతాడనడంలో ఎలాంటి సం దేహం లేదు. తదుపరి వన్డే ప్రపంచ కప్‌లో కూడా విరాట్ కనిపిస్తాడా లేదా అనేది చెప్పడం కష్టం. అతను 2011లో ప్రపంచకప్ గెలిచిన టీమ్ ఇండియాలో సభ్యుడిగా నిలిచాడు. వీరే కాకుండా షమీ, బుమ్రా ఆడతారా లేదా అనేది వారు ఎంత ఫిట్‌గా ఉన్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే వారిద్దరూ నిరంతరం గాయాలతో పోరాడుతున్నారు. రవీంద్ర జడేజా ఆడుతూనే ఉంటే మళ్లీ ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోగలడా?

# వివాహబంధంతో ఒక్కటై ఆరేళ్లు పూర్తయ్యాయి



చాలా మంది సెలబ్రిటీల మాదిరే.. టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మల ప్రేమ బంధం కూడా మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలిపోతుందంటూ సోషల్ మీడియాలో ఎన్నో వదంతులు వచ్చాయి. వాటన్నింటిని పటాపంచలు చేస్తూ.. తమ ప్రేమ బంధాన్ని విరుష్క జోడి పెళ్లి పీటలు వరకు తీసుకెళ్లారు. కోహ్లీ-అనుష్కలు వివాహబంధంతో ఒక్కటై ఆరేళ్లు పూర్తయ్యాయి. దీంతో సోషల్ మీడియాలో ఈ జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. దాంతో విరుష్క ట్రెండింగ్‌లోకి వచ్చింది. 2013లో ఓ షాంపు యాడ్ కోసం చేసిన చిత్రీకరణలో విరాట్ కోహ్లీ, అనుష్క శర్మలు మొదటిసారి కలుసుకున్నారు. ఇద్దరు చిత్రీకరణలో స్నేహితులుగా మారారు. ఆ తర్వాత వీరి స్నేహం కాస్తా ప్రేమగా మారింది. విరుష్క జోడి కొన్నేళ్లు ప్రేమాయణం సాగించారు. ఇరు కుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించడంతో.. 2017 డిసెంబర్ 11న ఇటలీలో అతికొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. వీరి ప్రేమబంధానికి గుర్తింపుగా 'వామిక' అనే కూతురు ఉంది. ప్రస్తుతం అనుష్క గర్భవతి. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ అనంతరం విరాట్ కోహ్లీ విశ్రాంతి తీసుకుంటున్నాడు. దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ ద్వారా తిరిగి భారత జట్టులోకి అడుగుపెట్టనున్నాడు. దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్, ఆపై ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024లో కోహ్లీ ఆడనున్నాడు. ప్రపంచకప్ 2023లో విరాట్ పరుగుల వరద పారించిన విషయం తెలిసిందే. మరోవైపు పెళ్లి అనంతరం అనుష్క శర్మ సినిమాలకు దూరంగా ఉంటూ.. కుటుంబంతో గడుపుతున్నారు.

## కవర్స్ కొనేంత డబ్బు దక్షిణాఫ్రికా వద్ద లేదా?

భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఆదివారం జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. డర్బన్‌లో వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో టాస్ వేయడం కూడా సాధ్యం కాలేదు. ఒక్క బంతి కూడా పడకపోవడంతో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుపై భారత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ మండిపడ్డారు. మైదానం మొత్తాన్ని కప్పి ఉంచే కవర్స్ కొనేంత డబ్బు కూడా దక్షిణాఫ్రికా వద్ద లేదా? అని విమర్శించారు. మైదానాన్ని కవర్స్‌తో కప్పి ఉంచలేనందుకే వన్డే ప్రపంచకప్ 2019లో ఎన్నో మ్యాచ్‌లు రద్దు అయ్యాయని గుర్తు చేశారు. స్టార్ స్పోర్ట్స్‌లో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ%ొా% 'మైదానం మొత్తం కవర్స్ కప్పి ఉంచకపోతే.. వర్షం ఆగిన తర్వాత కూడా మ్యాచ్ ఆరంభానికి ఇంకో గంట ఎదురుచూడాల్సి ఉంటుంది. మరోసారి వర్షం కురిస్తే మ్యాచ్ కొనసాగదు. ఈ విషయం అందరికీ తెలుసు. అన్ని క్రికెట్ బోర్డులకు చాలా డబ్బు వస్తోంది. అన్ని క్రికెట్ బోర్డుల దగ్గర పుష్కలంగా డబ్బులు ఉన్నాయి. డబ్బులు లేవని చెబితే అబద్ధం చెబుతున్నట్లే. బీసీసీఐ దగ్గర ఉన్నంత డబ్బు దక్షిణాఫ్రికా బోర్డు వద్ద లేకపోవచ్చు. కానీ మైదానంను కప్పి ఉంచే కవర్స్‌ను కొనేంత డబ్బు ఉంటుంది' అని అన్నారు. 2019 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌లో వాతావరణం అందరినీ నిరాశపరిచిందని బ్యాటింగ్ ఐకాన్ సునీల్ గవాస్కర్ గుర్తుచేశారు. 'మైదానంను కవర్స్‌తో కప్పి ఉంచలేనందుకే ప్రపంచకప్ 2019లో ఎన్నో మ్యాచ్‌లు రద్దు అయ్యాయి. వర్షం ఆగినా అవుట్ ఫీల్డ్ తడిగా ఉండడంతో చాలా జట్లు పాయింట్లు కోల్పోయాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో శ్రీలంక ఆడాల్సిన మ్యాచ్‌లు వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దు చేయబడ్డాయి. వెస్టిండీస్‌తో దక్షిణాఫ్రికా తలపడినా ఫలితం రాలేదు. ఈడెన్ గార్డెన్స్ మైదానం మొత్తాన్ని కవర్స్‌తో కప్పి ఉంచుతారు. మ్యాచ్ జరిగేలా సిబ్బంది ఏర్పాట్లు చేస్తారు. ఈడెన్ మైదానాన్ని గొప్పగా చేయడానికి సౌరవ్ గంగూలీ కారణం' అని గవాస్కర్ పేర్కొన్నారు.

## బెయిల్స్ మాత్రం ఎగరలేదు



ఫాస్ట్ బౌలర్ విసిరిన అద్భుతమైన బాల్‌కు మిడిల్ స్టంప్ కిందపడింది. బ్యాట్స్‌మెన్ కూడా క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఇది గమనించిన బ్యాటర్ కూడా ఔట్ అని భావించి, ఫీల్డ్ వదిలి వెళ్లబోయేందుకు సిద్ధమయ్యాడు. అయితే అంపైర్ నాటౌట్ అని ప్రకటించడంతో అంతా షాక్ అయ్యారు. ఇలాంటి వింత నిర్ణయానికి ఆస్ట్రేలియాలో జరిగిన ఓ క్లబ్ మ్యాచ్ సాక్షిగా నిలిచింది. మెల్‌బోర్న్ క్లబ్ క్రికెట్‌లో జరిగిన ఓ మ్యాచ్‌లో బ్యాటర్ క్లీన్ బౌలింగ్ చేశాడు. అంతే ఆ బంతి నో బాల్ కానేకాదు. అయినా, బ్యాటర్‌ను నాటౌట్‌గా ప్రకటించడంతో ఎవరికీ ఏం అర్థం కాలేదు. అసలేం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.. ఇక్కడ మిడిల్ స్టంప్ చూస్తే అసలు విషయం అర్థమవుతుంది. బాల్ చాలా అద్భుతంగా ఉంది. అయితే, ఆ బాల్ మిడిల్ స్టంప్‌ను తాకింది. దీంతో మిడిల్ వికెట్ పడిపోయింది. అయితే, ఇక్కడే ఉంది అసలు విషయం. మిడిల్ వికెట్ పడిపోయింది. కానీ, స్టంప్స్ మాత్రం అలాగే ఉండిపోయాయి. దీంతో అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. ఈ మేరకే ఐసీసీ నిబంధనల ప్రకారం అంపైర్ ట్విస్ట్ ఇచ్చాడు. ఐసీసీ నిబంధనల ప్రకారం, బౌల్డ్ అవుట్‌గా నిర్ణయించబడాలంటే బంతులు స్టంప్స్‌ను కింద పడేయాల్సి ఉంటుంది. అయితే ఈ మ్యాచ్‌లో మిడిల్ స్టంప్ కింద పడినా.. బెయిల్స్ మాత్రం ఎగరలేదు. దీంతో ఫీల్డ్ అంపైర్ నాటౌట్ అని నిర్ధారణకు వచ్చారు. ఇప్పుడు బౌల్డ్ చేసిన నాటౌట్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అంతకుముందు, 2019 వన్డే ప్రపంచకప్ సమయంలో, జింగ్ బేల్స్ చాలా చర్చనీయాంశమైంది. ఐసీసీ అందించిన లైటింగ్ బేల్స్ బౌల్డ్ అయినప్పటికీ పడకపోవడమే సర్వత్రా ఆగ్రహానికి కారణంగా నిలిచింది. ముఖ్యంగా 2019 వన్డే ప్రపంచకప్‌లో బౌల్డ్ అయినప్పటికీ, బెయిల్స్ పడకపోవడంతో ఐదుగురు బ్యాట్స్‌మెన్స్ నాటౌట్‌గా నిలిచారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
12-12-2023
9

## ప్రభుత్వ గ్యారంటీలు అమలు చేస్తున్నందుకు

### పరిశ్రమ కూలీలకు అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసినందుకు సంతోషిస్తూ జగిత్యాల పట్టణానికి చెందిన కాంగ్రెసు నాయకుడు ఏనుగుల రాజన్న సోమవారం అన్నదానం చేశారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేశారని అందుకు కృతజ్ఞతగా జగిత్యాల పట్టణంలోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మికులకు ఏనుగుల రాజన్న పుట్టినరోజు సందర్భంగా బిర్యానీతో కూడిన అన్నదానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా రాజన్నను జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్న కిషన్ రెడ్డి, కాంగ్రెసు నాయకులు గోళ్ల తిరుపతి, వంగల అమర్, మ్యాన మహేష్, గాదే శంకర్, చల్ల తిరుపతిలు అభినందించారు. కార్యక్రమంలో గంగం గంగారెడ్డి, కల్లెడ తిరుపతి, రాహుల్, ఆకాష్, బన్సీలాల్, బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత వయసు కలిగిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ

# ఓటరు జాబితా తయారు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్







టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందిగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్‌ను, పోలింగ్ కేంద్రాల జి.ఐ.ఎస్. ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలక పాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ . జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు తమ పేరును ఓటరుగా ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అందుకు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, తహాశీల్దార్లు కృష్ణ చైతన్య, వరందన్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల ఎంపీపీ కూనమల్ల లక్ష్మి పై అవిశ్వాస తీర్మానాన్ని జగిత్యాల ఆర్డీవో కు అందజేశారు. అవిశ్వాస తీర్మాన పత్రంపై మండలం లోని పదిమంది ఎంపీటీసీ సభ్యుల సంతకాలు చేశారు . ఈ సందర్భంగా ఎండపల్లి ఎంపీటీసీ ఎండీ బషీర్ మాట్లాడుతూ.... గ్రామాల్లోని అభివృద్ధి పనుల విషయంలో ప్రస్తుత ఎంపీపీ తీవ్ర జాప్యం చేశారని, తద్వారా ఎంపిటిసిలమైన మేము గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేకపోయామని తెలియజేస్తూ, ఆమె పరిపాలనపై విశ్వాసాన్ని కోల్పోయిన మేము ఆర్డీవో కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం అందజేసినట్లు ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు పేర్కొన్నారు.

## నాసామి రంగా నుంచి పాట విడుదల




సంక్రాంతికి 'నా సామిరంగా' చిత్రంతో సందడి చేయబోతున్నారు నాగార్జున. విజయ్ బిన్నీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆషికా రంగనాథ్ కథానాయిక. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఆదివారం 'నా సామిరంగ' నుంచి 'ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుందే... రమణి ముద్దుల గుమ్మ నందనా' అంటూ సాగే తొలి గీతాన్ని చిత్రబృందం విడుదల చేసింది. చంద్రబోస్ సాహిత్యానికి ఎంఎం కీరవాణి స్వరాలు సమకూర్చారు. రామ్ మిరియాల ఆలపించారు. ప్రసన్నకుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, మాటలు అందిస్తున్నారు.




## ఈ వారం చిన్న చిత్రాల హవా

### థియేటర్లలోకి వస్తున్న పలు సినిమాలు

ఈ ఏడాది చివరికి చేరుకుంది. నెలాఖరులో పెద్ద 'సలార్' 'డంకీ' లాంటి చిత్రాల హవా ఉండడంతో చిన్న చిత్రాలు అన్ని ఈ వారం విడుదలకు వరుస కట్టాయి. ఈ వారం థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమాల్లో జోరుగా హుషారుగా... ఒకటి. విరాజ్ అశ్విన్ హీరోగా అను ప్రసాద్ తెరకెక్కిస్తున్న చిత్రం 'జోరుగా హుషారుగా'. అను ప్రసాద్ దర్శకత్వంలో నిరీష్ తిరువిధుల నిర్మించారు. పూజిత పొన్నాడ కథానాయిక. 'బేబీ'తో పాపులర్ అయిన విరాజ్ నటిస్తున్న చిత్రమిది. పోస్టర్స్, ట్రైలర్స్ మెప్పించేలా ఉన్నాయి. ఈ నెల 15న విడుదల కానున్న ఈ చిత్రం చక్కని విజయం అందుకుంటుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఇకపోతే 'పిండం' చిత్రంతో ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు హీరో శ్రీరామ్. సాయికిరణ్ దైదా తెరకెక్కించిన ఈ చిత్రానకి యశ్వంత్ దగ్గుమాటి నిర్మాత. ఈ నెల 15న థియేటర్లలోకి వస్తోంది.. 'మరణం అనేది నిజంగానే అంతమా? మరణించిన తర్వాత ఏం జరుగుతుంది అనేది ఎవరైనా చెప్పగలరా? కోరికలు తీరని వారి ఆత్మలు ఈ భూమ్మీద నిలిచిపోతాయా? ఆ ఆత్మలు నిజంగానే మనకు హాని చేయగలవా? అన్న అంశాలతో సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతోంది. ఈశ్వరీరావు, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారర్ 'కలశ'..భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో కొండా రాంబాబు తెరకెక్కించిన చిత్రం 'కలశ'. రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. అన్ని డిసెంబరు 15న థియేటర్లలోకి రానుంది. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.

తికమక తాండ ..కవలలు హరికృష్ణ, రామకృష్ణ కథానాయకులుగా నటించిన చిత్రం 'తికమక తాండ'. యాని, రేఖ నిరోష కథానాయికలు. వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. తిరుపతి శ్రీనివాసరావు నిర్మాత. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుందీ చిత్రం. 'ఒక ఊరి నేపథ్యంలో సాగే కథ ఇది. తికమక తాండా అని ఆ ఊరిని ఎందుకన్నారనేది తెరపైనే చూడాలి' చిత్ర బృందం చెబుతోంది.క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'చే'. లాంగ్ లైవ్ అనేది ట్యాగ్ లైన్. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బి.ఆర్ సభావత నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ 15న ఈ చిత్రం విడుదల కానుంది.

## డెవిల్ ఫస్ట్ లుక్ విడుదల




నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తుండగా.. స్పై థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంచ్ చేసిన కల్యాణ్‌రామ్, మాళవిక నాయర్, ఎల్నాజ్ నొరౌజీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లతో పాటు డెవిల్ టీజర్.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే ఈ మూవీ నుంచి కొన్నాళ్లుగా ఎలాంటి అప్‌డేట్స్ రాలేదు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కొత్త న్యూస్ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం నయా అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ మూవీ ట్రైలర్‌కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను డిసెంబర్ 12న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఇక ఈ సినిమాను డిసెంబర్ 29న పాన్ ఇండియా లెవల్లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. దేశ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డెవిల్ ముసుగేసుకుని బ్రిటీషర్ల కోసం కళ్యాణ్‌రామ్ ఎందుకు పని చేశాడనే కాన్సెప్ట్‌తో పీరియాడిక్ స్పై థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. లుక్స్ పరంగా కళ్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో చాలా బాగున్నాడు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

## పిండం సినిమాకుఎ సర్టిఫికెట్



ఒకరికి ఒకరు ఫేమ్ శ్రీరామ్ నటిస్తున్న తాజా చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. కుశీ రవి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సాయికిరణ్ దైదా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక సాయికిరణ్‌కు ఇదే మొదటి మూవీ. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్, ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసు కుంది. సెన్సార్ బోర్డు ఈ మూవీకి 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ.. ఈ సినిమాను గర్భిణీ స్త్రీలు చూడవద్దని సెన్సార్ బోర్డు హెచ్చరిక జారీచేసినట్లు తెలిపింది.

## హాయ్ నాన్న మనసుకు హత్తుకునేలా ఉంది

### నానికి అభినందనలు తెలిపిన పుష్ప




నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసల వర్షం కురిపించారు. మధురమైన చిత్రమని, మనసుకు హత్తుకుందని ఆయన కొనియాడారు. నాని, మృణాల్ ఠాకూర్ జంటగా శౌర్యువ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాన్ని ఆయన వీక్షించారు. ఈ మేరకు చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ సినిమాకు రివ్యూ ఇచ్చారు. 'సోదరుడు నాని నటన అద్భుతం. ఆక్షణీయమైన స్క్రిప్టు వెలుగులోకి తెచ్చినందుకు టీమ్ మీద మరింత రెస్పెక్ట్ పెరిగింది. మృణాల్ నటన మనసుకు హత్తుకుంది. ఆ పాత్ర ఆమెకు లాగే బ్యూటిఫుల్‌గా ఉంది. మై డార్లింగ బేబీ కియారా.. నీ క్యూట్‌నెస్‌తో మనసుల్ని కరిగించేశావు. ఇక చాలు స్కూల్‌కి వెళ్లిపో. మిగిలిన ఆర్టిస్ట్‌లు కూడా ఎక్కడా పేరు పెట్టడానికి లేకుండా తమ ప్రతిభను చూపించారు. సాంకేతిక నిపుణుల అద్భుతమైన పని తెరపై కనిపిస్తోంది. ముఖ్యంగా కెమెరామెన సాను జాన వర్గీస్, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ గొప్ప టెక్నీషియన్స్ అని నిరూపించుకున్నారు. ఇక దర్శకుడు శౌర్యువ్ తొలి చిత్రంతోనే అందరినీ ఆకట్టుకున్నారు. ఎన్నో హృదయాలను హత్తుకునేలా, కంట తడి పెట్టేలా సన్నివేశాలను క్రియేట్ చేశారు. సీన్స్ ప్రజంటేషన్ చాలా బావుంది. ప్రతి సన్నివేశాన్ని చాలా మెచూర్డ్‌గా చిత్రీకరించారు, అద్భుతమైన స్క్రిప్టు ఎంకరేజ్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాతలకు అభినందనలు. 'హాయ్ నాన్న' చిత్రం తండ్రులనే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడి హృదయాన్ని హత్తుకుంటుంది' అని అల్లు అర్జున్ ట్వీట్‌లో పేర్కొన్నారు. బన్నీ చేసిన ట్వీట్‌కు నాని స్పందించారు. 'అర్హా తండ్రి ఆమోదించారు. మంచి సినిమా కోసం మీరు ఎప్పుడూ నిలబడతారు. థ్యాంక్యూ సో మచ్ బన్నీ' అని ట్వీట్‌కు రిప్లై ఇచ్చారు నాని.

## తుది దశకు గుంటూరు కారం షూటింగ్



మహేష్ బాబు, శ్రీలీల జంటగా నటిస్తున్న 'గుంటూరు కారం' సినిమా తుది దశకు చేరుకుంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈనెల 25లోపు మొత్తం పూర్తవుతుందని యూనిట్ సభ్యుల టాక్. కేరళకి వెళ్లి తీయాల్సిన పాటని హైదరాబాదులో తీసేసారు అని తెలిసింది. కేరళలో వరదలు, లైటింగ్ కూడా అనుకున్నవిధంగా లేకపోవటంతో ఆ పాటని హైదరాబాదులో పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. ఇది మాంటేజ్ పాట అని, ఇది ఇక్కడ హైదరాబాదులో పూర్తి చేసారని తెలిసింది. ఇక మిగతా పాటలని కూడా హైదరాబాదులోనే తీయనున్నట్టుగా కూడా తెలిసింది. ఒకటి శ్రీలీల, మహేష్ బాబు ల మీద ఉంటుందని, ఈ పాట కోసం ఒక ప్రత్యేక సెట్ కూడా తయారయిందని తెలిసింది. ఈ సినిమాలో మహేష్ బాబు పాత్ర పేరు రమణ అని కూడా ఒక చిన్న లీక్ బయటకి వచ్చింది. అలాగే ఇంకో మాస్ పాట కూడా ఉండబోతోందని, ఇది కూడా హైదరాబాదులో తీస్తారు అని తెలిసింది. ఇక మహేష్ బాబు, ప్రకాష్ రాజ్ మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాలో హైలైట్ గా వుంటాయని అంటున్నారు. వాళ్ళిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలన్నీ చాలా ఇంటెన్సిటీ తో వుంటాయని తెలుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాకి డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు అని కూడా తెలుస్తోంది. అన్నీ ఈ నెల 25లోగా పూర్తి చేసెయ్యాలన్న దృఢ సంకల్పంతో మొత్తం యూనిట్ వున్నారని తెలుస్తోంది. జనవరి 5 నుండి ప్రచారాలు కూడా మొదలుపెడతారని తెలుస్తోంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066